teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 395 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 9 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## కన్నుమూసిన ఈనాడు అధినేత రామోజీ రావు

**తెలుగు ప్రజలకు తీరని లోటని అభివర్ణించిన ప్రముఖులు**

**సంతాప సభలో పాల్గొన్న రాజకీయ, సినీ, మీడియా ప్రముఖులు**



హైదరాబాద్, జూన్ 08 (తీన్మార్ న్యూస్): ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు తుదిశ్వాస విడిచారు. తీవ్ర అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఆయన శనివారం తెల్లవారుజామున కన్నుమూసారు. దీంతో ఆయన కుటుంబసభ్యులు కన్నీటిసంద్రంలో మునిగిపోయారు. ఆయన మృతికి రాజకీయ, సినీ వ్యాపార ప్రముఖులు నివాళి అర్పిస్తున్నారు. జూన్ 5న శ్వాస తీసుకోడానికి ఇబ్బంది పడుతున్న రామోజీరావును కుటుంబసభ్యులు నానక్ రామ్ గూడలోని స్టార్ హాస్పిటల్ కు తరలించారు. వైద్యులు ఆయనకు పరీక్షలు నిర్వహించి స్టెంట్

మిగతా 2 లో

# ఆందోళన కలిగిస్తున్న ఫిట్‌నెస్







**ఫిట్నెస్ లేని స్కూల్ వ్యాన్లతో విద్యార్థులకు భరోసా కరువు**

- ప్రయివేట్ పాఠశాలలపై ప్రత్యేక నిఘా కరువు
- ఆర్టిఏ అధికారులు మేల్కొనాలి
- పిల్లల తల్లిదండ్రులకు "తీన్మార్ పత్రిక యాజమాన్యం" సూచనలు
- జిల్లా కలెక్టర్ల పరిశీలణ.. పట్టింపు తప్పనిసరి

తెలంగాణ బ్యూరో, జూన్ 08 (తీన్మార్ న్యూస్): పాఠశాలలు ప్రారంభమైనవి అంటే సందడిగా ఉండే తెలంగాణ రాష్ట్రంలో చాలా వరకు స్కూల్ వాన్లే ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఇందులో సందేహమే లేదు. చాలా మంది విద్యార్థులకు పాఠశాల వ్యాన్లు రోజువారీ దినచర్యలో అనివార్యమైన భాగంగా మారాయి. కాగా ఈ వాహనాల ద్వారా విద్యార్థులను ఇండ్లనుండి పాఠశాలలకు, పాఠశాలల నుండి ఇండ్లకు పిల్లలను వారి విద్యాసంస్థలకు తీసుకువెళ్లడం మరియు తిరిగి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఏది ఏమైనప్పటికీ, స్కూల్ వ్యాన్‌లపై ఆధారపడటం ఎక్కువగానే వుంది. దీని వల్ల విద్యార్థులకు అనుకూల మరియు ప్రతికూలమైన పరిస్థితులు

మిగతా 3 లో



## నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలపై స్పందించిన కేటీఆర్

**హై లెవల్ ఎక్స్ పర్ట్ తో విచారణకు డిమాండ్**

హైదరాబాద్, జూన్ 08 (తీన్మార్ న్యూస్): నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. హై లెవల్ ఎక్స్ పర్ట్ కమిటీ ద్వారా విచారణ జరిపించాలని కేటీఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన కీలకమైన ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది వైద్య

మిగతా 3 లో



## గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు సర్వం సిద్ధం

**పరీక్ష కోసం 897 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు**

**పరీక్ష రాసే అభ్యర్థుల కోసం టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు**

**ప్రధాన బస్ స్టేషన్లలో May I Help You కౌంటర్ల ఏర్పాటు**

.. వివరాలు 3లో

## ఎన్నికల కోడ్ ముగియడంతో హామీలపై సర్కార్ దృష్టి

**పథకాల అమలుపై ఆఫీసర్లతో మంత్రులు, ఎమ్మెల్యేల రివ్యూ**

**త్వరలో రైతు రుణమాఫీకి రంగం సిద్ధం**

ఎన్నికల కోడ్ ముగియడంతో తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలపై దృష్టి సారించింది. 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్ స్కీమ్‌ల అమలుకు అడ్డంకులు తొలగిపోయాయి. ఫిబ్రవరి చివరి వారం నుంచే రాష్ట్రంలో ఈ స్కీమ్స్ అమలువుతున్నా ఉమ్మడి పాలమూరు జిల్లాలో మాత్రం వరుసగా వచ్చిన ఎలక్షన్‌కోడ్ కారణంగా ఇంప్లిమెంటేషన్‌కు బ్రేకులు పడ్డాయి. ఈ నెల 6న కోడ్ ముగియడంతో మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ స్కీమ్‌లను అమలు చేసేందుకు ఆఫీసర్లతో రివ్యూ నిర్వహించి, ఈ నెల నుంచే అమలు చేసేందుకు రెడీ అవుతున్నారు.



తెలంగాణ బ్యూరో, జూన్ 08 (తీన్మార్ న్యూస్):

మూడు నెలలుగా బ్రేక్

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పింది. అధికారంలోకి వచ్చిన మొదటి రోజే 'మహాలక్ష్మి' స్కీమ్‌లో భాగమైన మహిళలకు బస్సుల్లో ఫ్రీ జర్నీని డిసెంబర్ 9న ప్రారంభించింది. ఆ తర్వాత 'చేయూత' స్కీం కింద రాజీవ్ ఆరోగ్య భీమాను రూ.10 లక్షలకు పెంచింది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి తన సొంత జిల్లా అయిన ఉమ్మడి జిల్లాలోని కొండగల్ నియోజకవర్గంలోని కోస్గిలో ఫిబ్రవరి 21న సీఎం పర్యటించారు. దాదాపు రూ.4,369 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, అక్కడే నిర్వహించిన బహిరంగ సభలో సీఎం పాల్గొన్నారు. సభలో వారంలో

మిగతా 3 లో



## మూడో సారి ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం

**దాదాపు 50 మందితో తొలి కేబినెట్ ప్రమాణ స్వీకారం**

**తొలి విడుత తెలంగాణలో ఇద్దరికి అవకాశం**

ప్రధానిగా మోదీ మూడో సారి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఆదివారం ఇందుకు ముహూర్తం ఖరారైంది. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలకు అవకాశం ఇస్తూ దాదాపు 50 మందితో మోదీ తొలి కేబినెట్ ప్రమాణ స్వీకారం చేయనుంది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఇప్పటికే ఎవరికి అవకాశం దక్కుతుందనే సంకేతాలు అందుతున్నాయి. మలి విడత విస్తరణలో మరి కొందరు ఆశావాహులకు ఛాన్స్ దక్కుతుందని ఢిల్లీ బీజేపీ నేతలు చెబుతున్నారు.

న్యూ ఢిల్లీ, జూన్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఈ సారి బీజేపీ ఎనిమిది ఎంపీ స్థానాలు గెలుచుకంది. ఇప్పటి వరకు కిషన్ రెడ్డి మాత్రమే కేంద్ర మంత్రిగా ఉన్నారు. ఈ సారి తెలంగాణలో రెండు నుంచి మూడు స్థానాలు దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో రాష్ట్రం నుంచి గెలిచిన బీజేపీ ఎంపీల్లో ఆశలు పెరుగుతున్నాయి. కిషన్ రెడ్డికి మ-రోసారి మంత్రి

మిగతా 3 లో



## పాఠశాలల యూనిఫామ్స్ పై సర్కారు కీలక నిర్ణయం

**స్టిచ్చింగ్ రేట్స్ ను రూ.50 నుండి రూ. 75 కు పెంచుతూ జీఓ జారీ**

హైదరాబాద్, జూన్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల రీఓపెనింగ్ సందర్భంగా కాంగ్రెస్ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ఉచితంగా అందించే స్కూల్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ రేట్స్ ను పెంచింది. ఈ మేరకు గతంలో రూ.50 గా ఉన్న స్టిచ్చింగ్ రేట్స్ ను రూ. 75 లకు పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులకు పెద్ద పీట వేసిన సర్కార్ రీఓపెనింగ్ సమయానికి స్కూళ్లలో మరమ్మత్తు పనులు

మిగతా 3 లో

## చేప మందు పంపిణీ కార్యక్రమంలో విషాదం

**లోపులాట జరగడంతో స్పృహ తప్పిన ఓ వ్యక్తి**

**చికిత్స పొందుతూ మృతి చెందిన రాజన్న**

హైదరాబాద్, జూన్ 08 (తీన్మార్ న్యూస్): మృగశిర కార్తె సందర్భంగా ఆస్తమా బాధితులకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండలో జూన్ 8న చేప మందు పంపిణీ కార్యక్రమంలో విషాదం చోటుచేసుకుంది. చేప మందు ప్రసాదం కోసం

మిగతా 3 లో



## అసోసియేషన్ల ముసుగులో కొన్నేళ్లుగా నగరంలోనే తిష్ట

**అసోసియేషన్ల ఒత్తిడి లేకుండా సాధారణ బదిలీ చేపట్టాలి**

**రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన డాక్టర్స్ జేఏసీ**

హైదరాబాద్, జూన్ 08 (తీన్మార్ న్యూస్): డీఎంఈ పరిధిలోని మెడికల్ కాలేజీ, హాస్పిటల్లో పని చేసే టీచింగ్, డాక్టర్స్ బదిలీలను పారదర్శకంగా చేపట్టాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ టీచింగ్ హాస్పిటల్స్ డాక్టర్స్ జేఏసీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. త్వరలో చేపట్టే సాధారణ బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా విడుదల చేయాలన్నారు. హైదరాబాద్ కోఠిలోని డీఎంఈ

మిగతా 3 లో



## క్యాబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు సమాచారం

**అధిష్టానం చేతిలో 6 గురు నూతన మంత్రుల జాబితా**



తెలంగాణ బ్యూరో, జూన్ 08 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం అందుతోంది. సీఎం రేవంత్ రెడ్డి హస్తంలో ఆరుగురి

మిగతా 3 లో

## తెలంగాణకు భారీ వర్ష సూచనలు

**మరో నాలుగు రోజుల్లో రాష్ట్రమంతా విస్తరించునున్న రుతుపవనాలు**

తెలంగాణ బ్యూరో, జూన్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణకు భారీ వర్ష సూచన చేసింది వాతావరణ విభాగం. ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి మెదక్ వరకు నైరుతి రుతుపవనాలు విస్తరించి ఉండగా ఇక తెలంగాణ అంతటా కూడా

మిగతా 3 లో




June
9
భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్ళు,
సుఖ:సంతోషలతో, కుటుంబ సభ్యుల
ప్రేమనురాగలు పొందుతూ ... చల్లగా ఉండాలని కోరుకుంటూ....
మా బంగారు తల్లి .....
సాన్వీక కి
పుట్టిన రోజు శుభాకాంక్షలు
అమ్మ-నాన్న :- బత్తుల మమత - గణేష్

## మూడో సారి ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారం

**మొదటి పేజీ తరువాయి**

పదవి ఖాయమనే చర్చ వినిపిస్తోంది. కరీంనగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కరీంనగర్ లోక్‌సభ స్థానం నుంచి, ధర్మపురి అర్వింద్ నిజామాబాద్ నుంచి రెండోసారి సిట్టింగ్ స్థానాలను నిలుపుకున్నారు.

**తొలి విడత ఇద్దరికే అవకాశం**

మల్కాజిగిరి నుంచి బరిలో దిగిన ఈటల రాజేందర్, ఆది నుంచి భారీ ఆధిక్యంతో దూసుకెళ్లి విజయ దుందుభి మోగించారు. అలాగే చేవెళ్ల నుంచి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ స్థానం నుంచి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ గెలుపొందారు. వీరంతా రాష్ట్రానికి సంబంధించి పార్టీలో కీలకంగా ఉన్న నేతలే. వీరిలో ఒకరిద్దరు మినహా ప్రస్తుతం గెలిచిన వారందరూ సీనియర్లే కావడంతో కేంద్ర మంత్రి పదవి ఎవరిని వరిస్తాయనేది చర్చనీయాంశంగా మారింది. తొలి విడతలో ఇద్దరికే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

**ఢిల్లీ నేతల తుది కసరత్తు**

ఢిల్లీ నుంచి అందుతున్న సమాచారం మేరకు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ కు అవకాశం దక్కే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. విస్తరణ సమయంలో మరో ఇద్దరికి అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే, కిషన్ రెడ్డికి ఖాయమని చెబుతున్న సమయంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, డీకే అరుణ అదే సామాజిక వర్గానికి చెందటంతో పార్టీ నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తి కరంగా మారుతోంది. అయితే, పార్టీ భవిష్యత్ ను పరిగణలోకి తీసుకొని నిర్ణయం ఉంటుందని ఢిల్లీ ముఖ్య నేతలు చెబుతున్నారు.

## నీట్ ఎగ్జామ్‌లో అవకతవకలపై స్పందించిన కేటీఆర్

**మొదటి పేజీ తరువాయి**

విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే నీట్ ఎగ్జామ్‌కు సంబంధించిన కొన్ని వ్యవహారాలు చూస్తుంటే కచ్చితంగా అవకతవకలు జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సంవత్సరం నీట్ ఎగ్జామ్‌లో 67 మంది విద్యార్థులు 720కి 720 మార్కులతో ఫస్ట్ ర్యాంక్ సాధించటం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. దీనితో తోడు ఈ సారి చాలా మంది విద్యార్థులు 718, 719 మార్కులు సాధించారు. నీట్‌లో (ం4, -1) మార్కింగ్ విధానం ఉంటుంది. ఈ లెక్కన 718, 719 మార్కులు రావటమన్నది సాధ్యమయ్యే పనికాదన్నారు. దీని గురించి ప్రశ్నిస్తే గ్రేస్ మార్కులు ఇచ్చామని చెబుతున్నారు. కొంతమంది విద్యార్థులకు ఏకంగా 100 వరకు గ్రేస్ మార్కులు ఇచ్చినట్లు తెలుస్తోంది. గ్రేస్ మార్కుల కోసం ఏ విధానం అవలంభించారన్నది చెప్పకపోవటం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. నీట్ ఫలితాలను ప్రిపోన్ చేసి ఎన్నికల ఫలితాల రోజే హడావుడిగా విడుదల చేయటం కూడా ఎన్నో అనుమానాలను రేకెత్తిస్తోందన్నారు. కొత్తగా ఏర్పడిన ఎన్డీయే సర్కార్ రానున్న రోజుల్లో ఇలాంటి సమస్యలకు సంబంధించి చాలా సవాళ్లను ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. అయితే నీట్ ఎగ్జామ్ విషయంలో బీఆర్ఎస్ తరపున పలు పశ్నలతో పాటు కొన్ని డిమాండ్లను కేంద్రం ముందుంచారు కేటీఆర్.

**కేంద్రానికి కేటీఆర్ ప్రశ్నలు, డిమాండ్లు**

1) గత 5 ఏళ్లలో తెలంగాణ నుంచి ఏ విద్యార్థి కూడా నీట్‌లో టాప్ 5 ర్యాకింగ్‌లో లేరు. దీనికి కచ్చితంగా నీట్ ఎగ్జామ్‌లో జరుగుతున్న అక్రమాలే కారణమని మేము నమ్ముతున్నాం.

2) గ్రేస్ మార్కుల కేటాయింపు కోసం అనుసరించిన విధానాన్ని బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక ప్రామాణిక పద్దతిలో ప్రతి విద్యార్థికి మేలు చేసేలా ఈ విధానం ఉండాలని బీఆర్ఎస్ కోరుతుంది. కానీ 1500 మంది విద్యార్థుల గ్రూప్‌కు మాత్రమే మేలు చేసే విధంగా గ్రేస్ మార్కులు కలిపారు. అది సరైన విధానం కాదు.

3) ఈ మొత్తం వ్యవహారంపై హై లైవల్ ఎక్స్‌పర్ట్ కమిటీతో విచారణ జరిపించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. నీట్ ఎగ్జామ్‌లో జరిగిన అవకతవకలు, అక్రమాలను బయటపెట్టి అన్యాయం జరిగిన విద్యార్థులకు వారి కుటుంబాలకు న్యాయం చేయాలి. అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు సర్వం సిద్ధం

హైదరాబాద్, జూన్ 08 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు సర్వం సిద్ధమైంది. నేడు జరగనున్న గ్రూప్ 1 పరీక్ష కోసం 897 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ కీలక ప్రకటన చేసింది. పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేసి వెల్లడించారు. గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అభ్యర్థులకు ఆదివారం రవాణాపరంగా అసౌకర్యం కలగకుండా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. రాష్ట్రంలోని 897 పరీక్షా కేంద్రాలకు బస్సులను నడపాలని క్షేత్రస్థాయి ఆర్టీసీ అధికారులకు ఇప్పటికే సంస్థ యాజమాన్యం ఆదేశాల్విడం జరిగిందని సజ్జనార్ తెలిపారు. రాజధాని హైదరాబాద్ నుంచి జిల్లాలకు శనివారం సాయంత్రం నుంచే అభ్యర్థుల రద్దీ ఎక్కువగా ఉన్నందున ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్ పాయింట్లలో తగు ఏర్పాట్లును సంస్థ చేసింది. ఆయా ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లలో ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది. రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను వారు అందుబాటులో ఉంచుతారన్నారు. రాష్ట్రంలోని ప్రధాన బస్ స్టేషన్లలో '%ఞిఎ × ఎవశ్రీజుశీబ%' కౌంటర్లను సంస్థ ఏర్పాటు చేసింది. అక్కడ పరీక్షా కేంద్రాల సమాచారాన్ని అభ్యర్థులకు ఇవ్వడంతో పాటు ఏ బస్సులో వెళ్లాలో అధికారులు చెప్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 4.03 లక్షల మంది విద్యార్థులు గ్రూప్-1 ప్రిలిమినరీకి హాజరవుతుండగా అందులో గ్రేటర్ హైదరాబాద్‌లోనే దాదాపు 1.70 లక్షల మంది రాస్తున్నారు. వారికీ రవాణాపరంగా అసౌకర్యం కలగకుండా రద్దీకి అనుగుణంగా సిటీ బస్సులను అందుబాటులో ఉంచడం జరిగిందని వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో క్షేమంగా పరీక్షా కేంద్రాలకు వెళ్లి ప్రశాంత వాతావరణంలో గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష రాయాలని కోరుతూ అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ చెబుతూ సజ్జనార్ ట్వీట్ చేశారు.

## కన్నుమూసిన ఈనాడు అధినేత రామోజీ రావు

**మొదటి పేజీ తరువాయి**



అమర్చారు. అయినప్పటికి ఆయన ఆరోగ్యం మెరుగుపడలేదు. మరింత క్షీణించడంతో వెంటిలేటర్ పై వుంచి చికిత్స అందించారు. అయితే శుక్రవారం రామోజీరావు ఆరోగ్య పరిస్థితి మరింత విషమంగా మారింది. చివరకు శనివారం తెల్లవారుజామున 3-4 గంటల మధ్య ఆయన కన్నుమూసారు. ఈ మేరకు రామోజీరావు కుటుంబసభ్యులు ప్రకటించారు. ఆయన పార్థీవదేహాన్ని రామోజీ ఫిల్మ్ సిటీకి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. అక్కడే ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నారు. పత్రికా రంగంలో చెరగని ముద్ర వేసిన ఈనాడు సంస్థల అధినేత, దిగ్గజ పాత్రికేయులు రామోజీరావు మరణం గురించి తెలిసిన రాజకీయ, సినీ, మీడియా ప్రముఖులు అత్యంత బాధాకరంగా తెలిపారు. సోషల్ మీడియా ద్వారా కూడా చాలా మంది స్పందించారు. రామోజీ రావుకి అశ్రు నివాళులు అర్పించారు. రామోజీరావు మరణం తెలుగు ప్రజలకు తీరని లోటు అని తెలిపారు.

# ఆందోళన కలిగిస్తున్న ఫిట్‌నెస్

**మొదటి పేజీ తరువాయి**



కలగలిపినట్లుగా ఉన్నాయి. అనుకూల పరిస్థితులు విద్యార్థులకు, తల్లిదండ్రులకు సహాయకారకాంగాను మరియు ప్రతికూల పరిస్థితులు అత్యంత భయాందోలనలకు దారి తీసే విధంగా ఉన్నాయి.

**ప్రమాదాలు మరియు భద్రతా ఆందోళనలు:**

తెలంగాణలో ప్రయివేట్ పాఠశాల వ్యాన్‌ల భద్రత పదేపదే ఆందోళన కలిగిస్తోంది. గతంలో ఎన్నో అనేక ప్రమాదాలు నమోదయ్యాయి. ఈ సంఘటనలు చిన్నపాటి ఘర్షణల నుండి ప్రాణాపాయంతో కూడిన విషాద సంఘటనల వరకు ఉన్నాయి. ఉదాహరణకు, జవహర్‌నగర్‌లో ఒక చిన్న పిల్లవాడు స్కూల్ వ్యాన్ చక్రాల కింద నలిగిపోవడంతో హృదయ విదారక ప్రమాదం జరిగింది. విద్యార్థి ప్రయాణీకుల శ్రేయస్సును నిర్ధారించడానికి కఠినమైన భద్రతా చర్యలు మరియు సాధారణ తనిఖీల అవసరాన్ని ఇటువంటి సంఘటనలు నొక్కి చెబుతున్నాయి.

**ప్రతికూల పరిస్థితులు ప్రభావాలు:**

స్కూల్ వ్యాన్ ల వల్ల ప్రయోజనాలు ఉన్నప్పటికీ, పాఠశాల వ్యాన్‌లు విద్యార్థులపై ప్రతికూల ప్రభావాలను కూడా చూపుతున్నాయి. ఈ వాహనాల భద్రతా ప్రమాణాల గురించి ఆందోళనలు లేవనెత్తుతున్నాయి. రద్దీ మరియు నిర్వహణ, సుదీర్ఘ ప్రయాణ సమయాలు ఉదయాన్నే పిక్-అప్‌లు మరియు సాయంత్రం డ్రాప్-ఆఫ్‌లకు దారితీయవచ్చు, విద్యార్థులకు తక్కువ నిద్ర, హోమ్‌వర్క్ మరియు పాఠ్యేతర కార్యకలాపాలకు తక్కువ సమయం మరియు విద్యార్థులు ఉదయాన్నే ప్రయాణించడాన్ని అసహ్యకరమైనవిగా అనిపించే పరిస్థితులు సర్వసాధారణం.. ఐతే ఇక్కడే ఉంది ఓ భయంకరమైన ప్రతికూల పరిస్థితి.. అది ప్రతీ తల్లిదండ్రులలో ప్రతీనిత్యం కలతపెట్టే విషయమే.

ప్రతీ యేడు పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో, తెలంగాణలో ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు లేదా అవసరమైన పత్రాలు లేకుండా చాలా వరకే పాఠశాలల యాజమాన్యాలు ఖర్చులకు బయపడి మరియు ఫిట్నెస్ విషయాలను ఆదమరిచి నడుపుతున్నాయి. ఇలాంటి వాటి వల్ల అనుకోని ప్రమాదాలు పొంచి ఉన్నాయనే అర్థం. అనుకోని ప్రమాదాల వల్ల జరిగే నష్టం అంతా ఇంతా కాదు.. ఊహకందనిది.. గుండెలు పగిలే పరిస్థితులే అవ్వి. వ్యాన్ల ఫిట్నెస్ లో ప్రధాన అంశాలు ముఖ్యంగా వ్యాన్ బాడీ కండిషన్, టైర్స్, లైట్స్, బ్రేక్స్, అద్దాలు, ప్రథమ చికిత్స పెట్టే, ఎమెర్జెన్సీ గ్లాస్ బ్రేక్ పరికరం, మంటలను ఆర్పు పరికరం అంతే కాక వ్యాన్ లో సమర్థమైన చేడు అలవాట్లు లేని డ్రైవర్, పిల్లలను క్రమ పద్ధతిలో ఇంక్కించుట మరియు దించుట, సీటింగ్ చేయుటకు ఒకరు ఉండటం ఇవ్వన్ని అత్యంత ప్రధానం.

కానీ ఎక్కువ స్కూల్ వాన్లల్లో ఇందులో ఏ ఒక్కటీ కూడా బాధ్యతగా నిర్వహించడం లేదు. కాగా సంబందించిన ఆర్టిఏ అధికారులు కూడా సమర్థవంతమైన తనిఖీలు లేకపోవడంతో పాఠశాలల యాజమాన్యాలు సైతం నిర్లక్ష్యం చేస్తున్నాయి. దీని ప్రభావం వెల్లకట్టలేదనే విషయాన్నీ ఆదమరుస్తున్నారు. పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే ఆర్టిఏ అధికారులు పాఠశాలల వ్యాన్లను తనిఖీ చేయడం, ఫిట్నెస్ లు పరిశీలించడం, వాడుకకు పనికి రాని రవాణా వాహనాలను సీజ్ చేయడం వంటివి చేయడం వల్ల పిల్లల భవిష్యత్ కు సర్టిఫికెట్ ఇచ్చినట్లే అవుతుంది. లేదా అతి ఘోరాలు జరిగే అవకాశాలు లెకపోలేదు.

**జిల్లా కలెక్టర్ల ఆదేశాలు తప్పనిసరి**

దీనిపై జిల్లా పరిధి ఉన్నత అధికారి ఐన జిల్లా కలెక్టర్లు గాని స్పందించి, పర్యవేక్షించి, తనిఖీలు నిర్వహించి విద్యార్థుల సురక్షిత ప్రయాణాలకు కంకణం కట్టుకున్నట్లయితే అనుకోని ప్రమాదాలను అరికట్టినట్టే. ప్రతీ జిల్లా కలెక్టర్ కూడా ఇది అత్యవసరంగా పరిగనించాలి.

**తప్పనిసరి ఆవశ్యకాలు:**

- ❖ పాఠశాల బస్సులు తప్పనిసరిగా తమ ఫిట్‌నెస్ సర్టిఫికేట్‌లను ఏటా పునరుద్ధరించుకోవాలి.
- ❖ ఇందులో ప్రథమ చికిత్స పెట్టె ఉండాలి.
- ❖ అటెండర్ ఎక్కించుటలో, దిగించుటలో సహాయకారిగా ఉండాలి.
- ❖ చెల్లుబాటు అయ్యే హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న మరియు 60 ఏళ్లు మించని డ్రైవర్ ఉండాలి.
- ❖ అత్యవసర నిష్క్రమణ విండోలు, మరియు మంటలను ఆర్పే పరికరం ఉండాలి.

ఈ చర్యలు విద్యార్థులను రక్షించడానికి పాఠశాల రవాణా భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాల్సిన ఆవశ్యకతను గతంలోని ప్రమాదాలు గుర్తు చేస్తుంది. ఆర్టిఏ యొక్క ప్రయత్నాలు కఠినమైన తనిఖీలను అమలు చేయడం మరియు నిబంధనలకు అనుగుణంగా ఈ సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**పిల్లల తల్లిదండ్రులకు తీన్మార్ పత్రిక యాజమాన్యం సూచనలు**

మీ మీ పిల్లలను పాఠశాలలో చేర్చు సందర్భంలో గాని, ఫీజు చెల్లించు సందర్భంలో గాని ప్రతీ ఒక్కరూ మీ పిల్లల సురక్షితం కై పాఠశాల వ్యాన్ల ఫిట్నెస్ సర్టిఫికెట్ మరియు డ్రైవర్ లైసెన్స్, వివరాలు, మెడికల్ సర్టిఫికెట్ లాంటి వివరాలను విధిగా తెలుకోవాలి. అంతే కాక చెక్ చేయాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది. ఆదమరిస్తే.. దానికి మూల్యం చెల్లించలేనిది.

## ఎన్నికల కోడ్ ముగియడంతో హామీలపై సర్కార్ దృష్టి

**మొదటి పేజీ తరువాయి**

రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ అమలు చేస్తామని చెప్పారు. అదే నెల 28 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఫ్రీ కరెంట్ అమలు చేశారు. కానీ, సీఎం ఇలాకాలో ఈ రెండు స్కీములు అమలు కావడం లేదు. ఈ స్కీం ప్రారంభించిన రోజే ఉమ్మడి జిల్లాలో మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల బై పోల్ ఎలక్షన్‌కు షెడ్యూల్ రిలీజ్ అయింది. మార్చిలో పార్లమెంట్ ఎలక్షన్స్‌కు ఈసీ షెడ్యూల్ రిలీజ్ చేసింది. దీంతో దాదాపు మూడు నెలలుగా ఈ స్కీమ్‌లు రాష్ట్రంలో అమలవుతున్నా, ఉమ్మడి జిల్లాలో అమలు కాలేదు. అయితే, ఈ నెల5న కోడ్ ముగిసింది. ఉమ్మడి జిల్లాలో కూడా ఈ స్కీమ్‌లు ఇంప్లిమెంట్ కానున్నాయి. వచ్చే నెల నుంచి 200 యూనిట్లలోపు కరెంట్ వినియోగదారులకు జీరో బిల్లింగ్ ఇవ్వనున్నారు.

**సోమవారం నుంచి రివ్యూలు**

ఈ స్కీములను మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో ఇంప్లిమెంట్ చేసేందుకు రాష్ట్ర సర్కారు సిద్ధమవుతోంది. ఈ మేరకు సోమవారం నుంచి ఆయా జిల్లాల విద్యుత్ శాఖ ఆఫీసర్లతో మంత్రులు, ఎమ్మెల్యేలు రివ్యూలు నిర్వహించనున్నారు. రివ్యూ అనంతరం ఎప్పటి నుంచి ఈ స్కీములను అమల్లోకి తీసుకొస్తారనే దానిపై క్లారిటీ రానుంది.

**త్వరలో రుణమాఫీ**

రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర సర్కారు సిద్ధమైంది. గత ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని ఐదేండ్లుగా పెండింగ్ పెట్టగా అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ రూ.2 లక్షలలోపు రైతు రుణాలను మాఫీ చేసేందుకు కసరత్తు ప్రారంభించింది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పంద్రాగస్టులోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం ప్రకటించారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడంపై ఆఫీసర్లతో రివ్యూ చేస్తున్నారు.

**సమీక్షలు నిర్వహించి అమలు చేస్తాం**

వరుస ఎలక్షన్ కోడ్‌తో ఉమ్మడి పాలమూరు జిల్లాలో రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఫ్రీ కరెంట్ స్కీమ్స్ అమలు కాలేదు. ఇప్పుడు కోడ్ ముగిసింది. ఈ రెండు స్కీమ్స్ త్వరలో ఇంప్లిమెంట్ చేసేందుకు ప్రభుత్వం దృష్టి పెట్టింది. జిల్లాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు రివ్యూ చేయనున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి మంగళవారం రివ్యూ నిర్వహిస్తాం.

– యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే, మహబూబ్‌నగర్

గృహజ్యోతి లబ్ధిదారులు

| జిల్లా | సిలిండర్లు | బెనిఫిషియర్స్ |
| --- | --- | --- |
| మహబూబ్‌నగర్ | 3,41,202 | 85,979 |
| నారాయణపేట | 1,14,937 | 54,919 |
| నాగర్‌కర్నూల్ | 2,04,510 | 95,230 |
| వనపర్తి | 1,19,158 | 62,824 |
| గద్వాల | 1,17,467 | 80,923 |

200 యూనిట్లలోపు వినియోగదారులు

| | |
| --- | --- |
| మహబూబ్‌నగర్ | 2,32,186 |
| నారాయణపేట | 1,00,216 |
| నాగర్‌కర్నూల్ | 1,35,416 |
| వనపర్తి | 1,24,311 |
| గద్వాల | 1,18,522 |

## పాఠశాలల యూనిఫామ్స్ పై సర్కారు కీలక నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి**

పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ పాఠశాలల రీఓపెనింగ్ జూన్ 12న ఉండటంతో ఇప్పటికే పిల్లలకు ఇవ్వాల్సిన పుస్తకాలు, యూనిఫామ్స్ పాఠశాలలకు చేరుకుంటున్నాయి. స్కూల్ రీఓపెనింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు పాల్గొననున్నారు. ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేపట్టనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల పాఠశాలలు ఉండగా వాటిల్లో 19 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరికి పుస్తకాలతో పాటు రెండు జతల యూనిఫామ్స్ అందించనున్నారు. సాధారణంగా ఈ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ బాధ్యతను మహిళ సంఘాలకు ఇస్తారన్న విషయం తెలిసిందే. అయితే స్టిచ్చింగ్ చార్జెస్ తక్కువగా ఉండటంతో తమకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటిని పెంచి తమను ఆదుకోవాలని మహిళ సంఘాలు కలెక్టర్లు, మంత్రులు, సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఊరటను ఇచ్చేలా రూ.50 ఉన్న స్టిచ్చింగ్ చార్జెస్ ను రూ.75 లకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

## చేప మందు పంపిణీ కార్యక్రమంలో విషాదం

**మొదటి పేజీ తరువాయి**

ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. భారీగా జనాలు అక్కడికి రావవడంతో తోపులాట జరిగింది. నిజామాబాద్ జిల్లా సిరికొండ గ్రామానికి చెందిన రాజన్న (57) ఉదయం 7 గంటల నుంచి క్యూలైన్ లో నిలబడి ఉన్నాడు. రద్దీ పెరిగి క్యూలైన్ లో లోపులాట జరగడంతో స్పృహ తప్పి పడిపోయాడు. వెంటనే స్థానికులు అతన్ని కేర్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతూ రాజన్న మృతి చెందాడు. శనివారం ఉదయం 9గంటలకు ప్రారంభమైన చేప మందు పంపిణీ కార్యక్రమం.. 24గంటలపాటు సాగుతుంది. ఈ కార్ర్యమాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు.

**అసోసియేషన్ల ముసుగులో కొన్నేళ్లుగా నగరంలోనే తిష్ట**

ఆవరణలో జేఏసీ చైర్మన్ డా.వి.శేఖర్ మాట్లాడారు. కొన్ని డాక్టర్స్ అసోసియేషన్ ముసుగులో ఉన్న నాయకులు గత కొన్నేళ్లుగా హైదరాబాద్ నగరంలోనే తిష్ట వేశారని వారి వల్ల జిల్లాలలో పని చేస్తున్న డాక్టర్లు అక్కడే ఉండిపోయారన్నారు. అలాంటి అసోసియేషన్ నాయకుల ఒత్తిడి లేకుండా సాధారణ బదిలీ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించి ఉస్మానియా, గాంధీలో పనిచేస్తున్న డాక్టర్లను వెంటనే బదిలీ చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ల ముసుగు కింద ఐదు సంవత్సరాలకు పైగా ఆయా ఆస్పత్రుల్లో కొనసాగుతున్నారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో కారణంగా కేవలం 20 శాతం వరకే బదిలీలు జరిగాయని... ఆ జీవోను రద్దు చేసి, పూర్తి స్థాయిలో బదిలీలు చేపట్టాలని ఆయన కోరారు. కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్స్ బదిలీల ప్రక్రియను వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలను రూపొందించేందుకు ప్రత్యేక కమిటీని నియమించాలని, బదిలీల ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచనలు

**మొదటి పేజీ తరువాయి**

విస్తరించబోతున్నాయి. మరో నాలుగు రోజుల్లో నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రమంతా విస్తరించనున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ఆవర్తనం, షియర్ జోన్ కారణంగా మరో 4 రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ తో పాటు పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ కొనసాగుతోంది. బలమైన ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. నేడు ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## క్యాబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు సమాచారం

**మొదటి పేజీ తరువాయి**

జాబితా ఉందట. తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు అయినట్లు సమాచారం. వచ్చే వారమే కొలువురు దీరనుందట రేవంత్ పూర్తి స్థాయి క్యాబినెట్. అధిష్టానం చేతిలో 6 గురు నూతన మంత్రుల జాబితా ఉందని సమాచారం. రేసులో విశాఖ అధినేత, సుశి ఇన్రా అధినేత, హైదరాబాద్ మాజీ మంత్రి, మాజీ నీటి పారుదల శాఖ మంత్రి ఉన్నట్లు సమాచారం అందుతోంది. నిజామాబాద్, ఆదిలాబాద్, హైద్రాబాద్, రంగారెడ్డి జిల్లాలకు మంత్రి పదవులు రానున్నాయట. ఉమ్మడి నల్లగొండకు మూడు పదవులపై రేవంత్ కు తలనొప్పిగా మారినట్లు సమాచారం. ముస్లిం మైనారిటీ నుండి ఒకరికి అవకాశం ఉండనుంది. మంత్రి పదవిపై ముదిరాజ్, లంబాడా వర్గాల ఆశలు ఎక్కువ అయ్యాయి. మరి 6 గురు నూతన మంత్రులు ఎవరనేది తెలియాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే.

## మత్స్యకార సంఘాల సమాఖ్య చైర్మన్ ఎన్నికపై హైకోర్ట్ ఆరా

### వివరణ కోరుతూ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ



హైదరాబాద్, జూన్ 08 (తీన్మార్ న్యూస్): జిల్లా మత్స్యసహకార సంఘాలతోపాటు మత్స్యకార సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ ఎన్నిక నిర్వహించకపోవడంపై వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వానికి శుక్రవారం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య చైర్మన్‌ను నామినేట్ చేయాలన్న ప్రతిపాదనపై వివరాలు సమర్పించాలని ఆదేశిస్తూ విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది. ఎక్కువ సంఖ్యలో ఉన్న తమ వర్గానికి చెందిన వ్యక్తిని కాకుండా బెస్త వర్గానికి చెందిన వ్యక్తిని నామినేట్ చేయడంపై తాము చేసిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకపోవడాన్ని సవాలు చేస్తూ హనుమకొండకు చెందిన బుస్సా మల్లేశం మరో 8 మంది హైకోర్టులో పిటిషన్ వేశారు.. దీనిపై జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది డి.ఎల్.పాండు వాదనలు వినిపించారు. తర్వాత న్యాయమూర్తి ప్రభుత్వానికి నోటీసులు జారీ చేశారు.










తీన్మార్
తెలుగు దినపత్రిక

# కూటమి చేయవలసిందేమిటి?

'ఇండియా' కూటమి ప్రధాని నరేంద్ర మోడీకి పగ్గాలు వేయటం వరకు మంచిపనే చేసింది. కాని అంతటితో పొంగిపోక 2029 ఎన్నికల నాటికి తన అజెండా ఏమిటో నిర్ణయించుకుని ఆ ప్రకారం వ్యవహరించినట్లయితే మాత్రమే ఉపయోగం ఉంటుంది. లేనట్లయితే, రాగల అయిదేళ్లలో తమ ప్రస్తుత విజయం ఈ విధంగానే నిలవగలదని గాని, ఈ బలం ఇదే విధంగా ఆటోమేటిక్‌గా పెరుగుతుందని గాని హామీ లేదు. అంతేకాదు. ప్రస్తుతం తగిలిన ఎదురు దెబ్బల నుంచి మోడీ, బిజెపి, సంఘ్‌పరివార్‌లు పాఠాలు నేర్చుకొనబోవని గాని, పొరపాట్లను సరిదిద్దుకుని 2029 నాటికి తిరిగి పుంజుకోవని కూడా హామీ లేదు. అందువల్ల 'ఇండియా' కూటమి పార్టీలు ప్రస్తుతం ఉత్సాహోద్వేగాల నుంచి కొద్ది కాలానికి తేరుకున్న తర్వాత ఏమి చేయగలవన్నది కీలకమైన ప్రశ్న. మోడీకి పాఠం చెప్పి, కూటమికి కొంత ప్రోత్సాహం ఇచ్చిన దేశ ప్రజలు అటు ఆయన దిద్దుబాట్లను, ఇటు కూటమి తన గత వైఫల్యాలకు చేసుకునే దిద్దుబాట్లను కూడా జాగ్రత్తగా గమనిస్తారు. ప్రజలు మోడీ సీట్లను తగ్గించి కూటమి సీట్లనయితే పెంచారు గాని, మోడీని పూర్తిగా తిరస్కరించటమో, కూటమి పూర్తిగా ఆమోదించటమో చేయలేదన్నది గమనించవలసిన విషయం. అంకెల వివరాలు, హెచ్చుతగ్గులు ఎట్లున్నా అంతిమంగా తేలేది మోడీ ప్రభుత్వం వరుసగా మూడవసారి ఏర్పడుతుండటం. యథాతథంగా అది ఒక ఘనతేనని అంగీకరించక తప్పదు. అదే విధంగా, మోడీ పదేళ్ళ పాటు పాలించి ఇంతటి యాంటీ ఇన్‌కంబెన్సీని మూటగట్టుకున్నా, ఇన్నిన్ని పార్టీలు కూటమిగా ఏర్పడి కూడా స్వంత మెజారిటీ సాధించలేకపోయాయి. కాంగ్రెస్ అయితే మిత్ర పక్షాల మద్దతుతో అయినా 100 సీట్లకు చేరలేకపోయింది. ఇవన్నీ కూటమి వైఫల్యాలని కూడా అంగీకరించక తప్పదు. మోడీ 2014 లో అధికారానికి వచ్చిన పదేళ్ళ తర్వాత పరిస్థితి ఇది. అనగా, 2029 వరకు మరొక అయిదేళు ్ళ కలిపి మొత్తం 15 సంవత్సరాల స్థితి ఇదన్నమాట. కాంగ్రెస్‌కు గాని, దాని మిత్ర పక్షాలకు గాని ఇది సాధారణమైన అనుభవం కాబోదు. విషయం ఏమంటే, పైన అనుకున్నట్లు, కాంగ్రెస్ పార్టీ, 'ఇండియా' కూటమి సమయాన్ని వృథా చేయకుండా తమ విధానాలు ఏమిటో ఉమ్మడిగా చర్చించి నిర్ణయించుకోవాలి. అవి పూర్తి ప్రజానుకూలంగా ఉండాలి. వాటిని ఇప్పటి నుంచే నిరంతరం ప్రజలలోకి దేశమంతటా తీసుకు వెళ్ళాలి. మరొక స్థాయిలో, కూటమి ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో వాటిని నిజాయితీతో, పట్టుదలగా అమలు జరుపుతూ, తమ పరిపాలన బిజెపి కన్న, ఎన్‌డిఎ కన్న ఏ విధంగా మెరుగైనదో ఆయా రాష్ట్రాల ప్రజలతో పాటు మొత్తం దేశానికి రుజువు పరచాలి.అది చూసి, ఎన్‌డిఎ రాష్ట్రాల ప్రజలు కూడా తమ పట్ల ఆకర్షితులయేట్లు చేసుకోవాలి. అంతేతప్ప, మోడీ ఇపుడు విఫలమైనట్లు 2029 నాటికి మరింత విఫలమై తీరగలరని, అపుడు అధికారం దానంతట అదే, మిగల పండిన పండువలే చెట్టుపై నుంచి రాలి తమ దోసిట పడగలదనే ధోరణిని రానివ్వకూడదు. ఇదంతా ఇంత దీర్ఘంగా అనుకోవటానికి రెండు ముఖ్యమైన కారణాలున్నాయి. ఒకటి, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తన దీర్ఘ కాలపు లోపాలను ఎంత కాలం గడిచినా సరిదిద్దుకోవటం లేదు. ఆ పార్టీకి సంబంధించి విధానపరమైన, పరిపాలనా పరమైన, నైతికతాపరమైన, సంస్థాగతమైన, నాయకత్వపరమైన లోపాలు అనేకం ఉన్నాయి. అవి ఏళ్ళ తరబడిగా ఎటువంటు దిద్దుబాట్లు లేక ఇంకా పేరుకుపోతూ వస్తున్నాయి. ఇదంతా చాలదన్నట్లు పార్టీ నాయకత్వం బలహీనంగా మారింది. ఈ పరిస్థితులన్నింటి ఫలితంగానే కాంగ్రెస్ అత్యధిక రాష్ట్రాలతో పాటు జాతీయ స్థాయిలోనూ అధికారం కోల్పోతున్నది. ఈ ధోరణి మొదలైన తర్వాత కూడా ఆ పార్టీ మేల్కొనలేదు. సుమారు 15 సంవత్సరాల కిందట సోనియా గాంధీ అప్పటికి గల సుమారు తొమ్మిది మంది కాంగ్రెస్ ముఖ్యమంత్రులతో చింతన్ బైఠక్ సమావేశం ఒకటిని నిర్వహించారు. తమ రాష్ట్రాల పరిపాలన ఆదర్శవంతంగా సాగాలని, ఆ తీరుపై నివేదికలను తరచు ఎఐసిసికి పంపాలని, వాటిపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వాలకు తగు సూచనలు చేయగలమని చెప్పారు. అది ఒక కొత్త పద్ధతి కాగలదని, అందువల్ల అనేక ఉపయోగాలు ఉండగలవని కాంగ్రెస్ వాదులతో పాటు దేశ ప్రజలకు కూడా ఆశాభావం కలిగింది. ఆ ప్రణాళిక అమలై ఉంటే ఎట్లుండేదో గాని కొద్ది కాలానికే అది మూలనపడిపోయింది. దీనంతటిని బట్టి అర్థమయేదేమిటి? కాంగ్రెస్ కేవలం స్వయంకృతమైన వివిధ వైఫల్యాల కారణంగానే 2014, 2019, 2024 లలో వరుసగా మూడు సార్లు అధికారానికి రాలేకపోయింది. ఈసారి సీట్లు 99కి పెంచుకోగలిగామని, మోడీ జోరును అరికట్టామని అల్ప సంతోషంతో సంబరాలు చేసుకోవచ్చుగాక.అందులో తప్పుందని కాదు. మనుషులు అల్ప సంతోషాన్నయినా అనుభవించి తమకు తాము ధైర్యం చెప్పుకోవలసిందే. కాని, అక్కడి నుంచి బయలుదేరి భవిష్యత్తు గురించి ఆలోచించటం అంతకన్న ముఖ్యం. ఆ పని చేయగలరా అన్నది ప్రజలు గమనించవలసిన విషయం. నిజానికి వారికి ఈ స్పృహ 2014 లోనే కలగవలసింది. 2019 నుంచి కొనసాగవలసింది. అది జరిగితే, తమ ఏలుబడిలో గల కర్నాటక, తెలంగాణలలో సీట్లు ఈ విధంగా పరిమితమయేవి కాదు. తాము 'ఇండియా' కూటమి పేర ఇన్ని పార్టీలను వెంట చేర్చుకుని వాటిపై ఆధారపడి కొన్ని సీట్లు తెచ్చుకోవలసిన విధిలేని స్థితి ఎదురయేది కాదు. కాంగ్రెస్ పార్టీ 2004, 2009లో యుపిఎ పేరిట కూటమి ప్రభుత్వాలను ఏర్పాటు చేసినప్పుడు తమది పూర్తి పైచేయిగా ఉండేది. కాని ఇపుడు అందుకు భిన్నంగా, 'ఇండియా' కూటమి పార్టీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసిన దుస్థితిలో ఉన్నారు. అనగా, కాంగ్రెస్ భవిష్యత్ ప్రయాణం సుదీర్ఘమైనది అన్న మాట. ఇండియా వంటి వైవిధ్యతతో కూడిన వర్ధమాన దేశానికి బిజెపి వంటి మతతత్వ మితవాద పార్టీ గాక, కాంగ్రెస్ వంటి మధ్యే మార్గ, ఉదారవాద పార్టీ అవసరమని చెప్పాలి. ఆ పార్టీ స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి అదే పద్ధతిలో రూపొందుతూ రావటం తెలిసిందే. కాని అంతటి గొప్ప స్థితిని, అవకాశాన్ని ఆ పార్టీ చేజేతులా కోల్పోవటం పైన చెప్పుకున్న పలు విధాలైన స్వీయ వైఫల్యాల వల్లనే. ప్రస్తుత ఫలితాల దరిమిలా కాంగ్రెస్ గాని, 'ఇండియా' కూటమి గాని ఏమి చేయాలన్నది రెండవ ప్రశ్న. ఫలితాల వివరాలు వస్తుండగా అర్థమవుతున్నది, మోడీ ఆర్థిక విధానాల వల్ల జీవితాలు ఛిన్నాభిన్నమవుతున్న పేదలు, దిగువ మధ్య తరగతి వారు, గ్రామీణులు 2014, 2019 కి భిన్నంగా ఈసారి ఎక్కువగా మోడీకి వ్యతిరేకంగా ఓటు చేశారు. ఎగువ తరగతుల వారు, పట్టణ వాసులు ఎక్కువగా ఆయన పట్ల మొగ్గు చూపారు.




# సేవలకు గుర్తింపుగా సురేష్ శెట్టికి సన్మానం

ఆత్మకూర్, జూన్ 08(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు పట్టణంలో శనివారం పూరి సురేష్ శెట్టి ఆత్మకూరు వచ్చిన సందర్భంగా ఆత్మకూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో షాలువతో పూరి సురేష్ శెట్టి కి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు శేఖర్ మాట్లాడుతూ సురేష్ శెట్టి కారోన కాలంలో ఆయన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా కరోనా పేషంట్లకు దగ్గరికి వెళ్లి మాస్కులు, అన్నదానం, శానిటైజర్లు, ఉచితంగా అంద చేశారని వారు చెప్పారు. కృష్ణపట్నం ఆనందయ్య మందును, నిత్యవసర వస్తువులు, పలు సేవా కార్యక్రమాలు శ్రీ వాసవి సేవాసమితి, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవలో అందించారని, నిస్వార్థ సేవలకు గుర్తింపుగా తమిళనాడులోని ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ వారు డాక్టర్ రేట్ పట్టా ఇచ్చి ఆయనను ఘనంగా సత్కరించినట్లు ఆయన పేర్కొన్నారు. పూరి సురేష్ శెట్టి నిత్యం ప్రజా సేవలో ఉండటం గర్వకారణమని వారు కొనియాడారు. పూరి సురేష్ శెట్టి వనపర్తి ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులుగా సేవలందిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని



సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు నాగరాజు, శేఖర్, శివరాజు, నరసింహ శెట్టి, లక్ష్మీనారాయణ శెట్టి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



ఆత్మకూర్, జూన్ 08(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో పాలమూరు పార్లమెంటు స్థానంలో డీకే అరుణమ్మ విజయం సాధించిన సందర్భంగా పెద్దమ్మ తల్లి ని తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు బండ్ల లక్ష్మీకాంత్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కును తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని, అదేవిధంగా గుడి ప్రాంగణంలో ఉన్న బోరు మోటర్కు అనుసంధానంగా ఒక వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల బిజెపి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు తమ్మలి విజయ్, తమ్మలి వెంకటేష్, అనిల్ కుమార్ గౌడ్, ఎల్ఐసి రమేష్, చందు, రాజు, ఎల్లన్న, సూరి, వెంకటరాములు, ఆంజనేయులు, రాము, రవి మరియు కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లోయర్ జూరాలలో కాపర్ వైరు చోరీ

## – ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసిన అధికారులు



ఆత్మకూర్, జూన్ 08(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలంలోని లోయర్ జూరాల ప్రాజెక్టులో శుక్రవారం చోరీ జరిగినట్లు అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశారని ఎస్సై నరేందర్ తెలిపారు. లోయర్ జూరాల లో అసిస్టెంట్ ఇంజనీర్ గా పని చేస్తున్న వెంకటేశ్వర్ రావు గోడౌన్ లో రోజు మాదిరిగానే ఉన్నటువంటి కాపర్, ఇతర సామాగ్రిని పర్యవేక్షిస్తూనే ఉన్నారు. ఈనెల 4,5,6 తేదీల్లో కూడా



స్టోర్ లోసామాను భద్రంగా ఉందని తెలిపారు. ఏడో తేదీ శుక్రవారం స్టోర్ను పరిశీలించగా అందులో ఉన్న 95 వేల విలువగల కాపర్ వైర్ అలాగే ఇతర సామాగ్రి చోరీకి గురైనట్లు గుర్తించామని ఫిర్యాదుదారుడు తెలిపారని ఎస్ఐ అన్నారు. చోరీ అయిన సొత్తు దాదాపు రూ.95000/ - ఉంటుందని ఈ విషయాన్ని సెక్యూరిటీ సిబ్బందికి ఇతర పై అధికారులకు తెలిపి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ప్రాజెక్ట్ అధికారులు చేసిన ఫిర్యాదు మేరకు లోయర్ జూరాల్లో చోరీ జరిగిన స్టోర్ గోడౌన్ పరిశీలించి కేసు నమోదు చేసుకొని జరిగిన చోరీపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేందర్ తెలిపారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తో మర్యాదక పూర్వక భేటీ



## – విజయ్ యాదవ్

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 08(తీన్మార్ న్యూస్): పట్టభద్రుల ఎమ్మెల్సీ గా తీన్మార్ మల్లన్న గెలుపు చరిత్రాత్మకం అని, తీన్మార్ మల్లన్న టీం వనపర్తి జిల్లా అధ్యక్షుడు, తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమిటీ సభ్యుడు దండే విజయ్ యాదవ్ హైదరాబాద్ లోని తీన్మార్ మల్లన్న కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం ఎమ్మెల్సీ గా గెలిచిన తీన్మార్ మల్లన్నను శాలువా తో సన్మానించారు. అనంతరం విజయ్ యాదవ్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న నిత్యం ప్రజల సమస్యలే ఎజెండా గా కొట్లాడుతూ అనేక అక్రమ కేసులను ఎదుర్కొని జైలుకు సైతం వెళ్లాడని, ప్రజా నేత గా నేడు మల్లన్న విజయం సాధించడం మంచి పరిణామమని, తీన్మార్ మల్లన్న కు ఓటు వేసిన ప్రతి పట్టభద్రునికి ధన్యవాదాలు అని తెలిపారు.

# రాజీ మార్గమే రాజమార్గం

## – మెగా లోక్ అదాలత్ లో సివిల్ జడ్జి

రామన్నపేట, జూన్ 08(తీన్మార్ న్యూస్): "రాజీమార్గమే రాజమార్గం" మెగా లోకదాలత్ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ ప్రదీప్, అన్నారు. రాజీమార్గమే రాజమార్గమని కేసులు రాజీ కుదుర్చుకొని పరిష్కరించుకోవడం ద్వారా ఇద్దరికీ న్యాయం జరుగుతుం దని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ ప్రదీప్, చందన లు పిలుపునిచ్చారు. మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో మెగా లోక్ అదాలత్ సందర్భంగా నిర్వహించిన సదస్సు లో పాల్గొని మాట్లాడుతూ దారిద్ర రేఖ దిగువన ఉన్న పేద నేరస్తులకు మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో ఉచిత సేవ నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు కేసుల సత్వర పరిష్కారానికి న్యాయవాదులు క్లైంట్లు, ప్రజలు, పోలీసు యంత్రాంగం, అంతా కూడా సహకరించి కేసులను సత్వరమె, పరిష్కరించడానికి కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏజిపి ఉయ్యాల హనుమంతు, జినుకల ప్రభాకర్, పిపి ఖాజాఅలి, న్యాయవాదులు పాల్వంచ జగతయ్య, మామిడి వెంకట్ రెడ్డి, దినేష్, సుక్క శ్రవణ్ కుమార్, నోముల స్వామి, డి.సత్తయ్య, రమేష్, సీఐ వెంకటేశ్వర్లు, రామన్నపేట, మోత్కూర్ ఎస్ఐలు, ఎస్సూపరిండెట్స్ గంగాభవాని,శివరాజ్ మా,సాయి,పోలీస్ సిబ్బంది తదితరులు"







రాజీమార్గమే రాజమార్గం" మెగా లోకదాలత్ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ ప్రదీప్, అన్నారు. రామన్నపేట జూనియర్ సివిల్ జడ్జ్, అండ్ అడిషనల్ జూనియర్స్ సివిల్ జడ్జి కలిపి మొత్తము 1551 కేసులు పరిష్కారం కావడం జరిగిందని తెలిపారు.

# పేదరాలి మృతికి సంతాపం

### – ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డి

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 08(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండల గ్రామంలో కీర్తిశేషులు గొల్ల బందన్న భార్య వెంకటమ్మ శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. మృతి చెందిన విషయం పెద్దమందడి కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి మృతురాలి కుటుంబానికి సంతాపం తెలుపుతూ, మృతురాలి కుటుంబానికి అంత్యక్రియల కొరకై ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, ఎంపీటీసీ బుచ్చన్న, మాది స్కూల్ చైర్మన్ రవి, వార్డ్ నెంబర్లు రామాంజనేయులు, ఉషన్న యాదవ్, టిఎంఆర్ నాయకులు ఎస్, రాఘవేందర్, రాజశేఖర్ హనుమంతు, కేశవులు, కృష్ణయ్య, గొల్ల నాగమ్మ, పాల్గొని వారి ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయాన్ని అందుకున్న కుటుంబ సభ్యులు



ఎమ్మెల్యే మెగా రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# సినీ, మీడియా రంగంలో తనదైన ముద్ర వేసిన వ్యక్తి రామోజీరావు



వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 08(తీన్మార్ న్యూస్): సినిమారంగంలో, మీడియా రంగంలో అనూహ్యమైనటువంటి మార్పులు తీసుకువచ్చి ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో ప్రశ్నించే గొంతుకగా వెలుగెత్తిన అక్షర యోధుడు రామోజీరావు మరణం మీడియా రంగానికి అటు సిని రంగానికి తీరని లోటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. 1974లో ఈనాడు పేపర్ ను స్థాపించి పత్రికా రంగంలో తనదైన ముద్రను వేశారని ఆయన అన్నారు. తెలుగు భాషను కాపాడుకునేందుకు ప్రతి అక్షరం తెలుగులోనే రాయాలని సంకల్పించి, తెలుగు వెలుగు మాసపత్రికను స్థాపించారని ఆయన గుర్తు చేశారు. ఉషా కిరణ్ మూవీస్ ను స్థాపించి ప్రపంచ గుర్తింపు పొందిన ఫిలిం సిటీని ఏర్పాటు చేసి తెలుగు చలనచిత్ర రంగంలో చెరిగిపోని ముద్ర వేశారు. రామోజీరావు 1000 పదాల కన్నా ఒక దృశ్యం మిన్న అని భావించిన ఆయన 1995లో ఈటీవీని ప్రారంభించి 2003లో ఈటీవీ 2...24 గంటల వార్త ప్రసారాలను ప్రజలకు అందించారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామోజి రావు మృతి పట్ల ఆయన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# అక్రమంగా పశువులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

### – జిల్లా ఎస్పి రక్షితమూర్తి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 08(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లాలో అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి తెలియజేశారు. సంబంధిత పోలీసులకు, 100, లేదా కంట్రోల్ రూమ్ 63039 23200 కు సమాచారం అందించాలే తప్ప, స్వయంగా వెళ్లి అక్రమంగా అడ్డుకోనీ గొడవలు సృష్టించినట్లయితే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున, పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారుల సమన్వయంతో జిల్లాలో మూడు చెక్ పోస్ట్ లను నిర్వహించి ఎలాంటి తరలింపునకు పాల్పడకుండా ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బక్రీద్ పండుగను శాంతి పూర్వకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి ప్రణాళికలతో కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో గోపాల్పేట మండలంలోని బుద్ధారం గండి దగ్గర, పెద్దమందడి మండలం నేషనల్ హైవే మోజర్ల దగ్గర, పెబ్బేరు బైపాస్ దగ్గర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రధాన పశువుల సంతలో పశు వుల రవాణాకు కావాల్సిన



అనుమతి పత్రాలు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని వాటిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. వధశాలకు అనుమతి లేని పశువులను, దూడలు, గోవులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. పశువుల వ్యాపారులు ఈ సున్నితమైన అంశాన్ని గమనించాలన్నారు.

# విజయవంతంగా మెగా లోక్ అదాలత్

### – రాజీ మార్గమే ఉత్తమం

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూన్ 08(తీన్మార్ న్యూస్): శనివారం నాడు మెగా లోక్ అదాలత్ విజయనతంగా పూర్తి చేశారు. జాతీయ లోక్ అదాలత్ ను యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ఆవరణలలో ఉదయం 10.30 గం.ల నుండి సాయంత్రం వరకు నిర్వహించబడింది. ఈ జాతీయ లోక్ అదాలత్ ను కోర్టు ప్రాంగణములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఎ.జయరాజు ప్రారంభించారు. ఈ కార్యాక్రమములో న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయ సేవ అధికార సంస్థ చట్టం ద్వారా ప్రజలకు ఉచిత న్యాయం, న్యాయవిజ్ఞానం అందచేయటమే కాకుండా లోక్ అదాలత్ ద్వారా చిన్న తగాదాలను రాజీ చేసుకొని స్నేహపూర్వక వాతావరణములో ఉండటమే కాకుండా, సివిల్ కేసులను కూడా పరిష్కరించుకొని తమ కుటుంబ శ్రేయస్సుకు, ఆర్థిక ప్రగతికి తోడ్పడుతుందని, రాజీయే రాజ మార్గమని, లోక్ అదాలత్ లో వరకట్నం, క్రిమినల్ కేసులోని






ఇరువురు భార్యా భర్తలు వారి వివాదాన్ని విడనాడి తిరిగి వారి వైవాహిక జీవనములో కలువటం విశేషం అని తెలిపి జిల్లా మొత్తంగా 8 లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేయడమైనదని, కేసుల పరిష్కారానికి జిల్లాలోని అందరూ న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు యంత్రాంగం ఎంతో కృషి చేశారని, పోలీసువారు వివిద రకాల విధులలో నిమగ్నమై ఉంటూ సమయం కేటాయించలేని పరిస్తితులలో కూడా జిల్లాలోని పెండింగు కేసులను పరిష్కరించవలెనని చేసిన సూచనలకు అనుగుణముగా కృషి చేశారని తెలిపారు.

ఈ కార్యాక్రమంలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జ్ మరియు కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వి. మాధవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ డి.నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. కవిత, ఎసిపి రవీందర్ రెడ్డి, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాథ్, ఎపిపి. ఒ సౌజన్య, న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్.జయపాల్, జి.శంకర్, కక్షిదారులు, పోలీసు యంత్రాంగం, కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా 8421 క్రిమినల్ కేసులు, 6 సివిల్ కేసులు, ప్రి లిటిగేషన్ కేసులు టెలిఫోన్ ఋణ బకాయల కేసులు 15, ఎస్.బి.ఐ. 13 కేసులను, ట్రాఫిక్ చలాన కేసులు 13974 మొత్తం 22429 పరిష్కరించబడ్డాయి.




# కొత్తగట్టు పెద్దచెరువులో అక్రమ మట్టి దందా

### అనుమతి ఒకచోట.. పనులు ఒక చోట..?

### మట్టి దందాను అడ్డుకున్న గ్రామస్తులు..!





ఆత్మకూర్, జూన్ 08 (తీన్మార్ న్యూస్): ఆత్మకూర్ మండలం కొత్తగట్టు గ్రామంలో కొత్తగట్టు పెద్ద చెరువులో అడ్డు అదుపు లేకుండా అక్రమ మట్టి దందా యదేచ్ఛగా జరుగుతున్న కూడా అధికారులు కన్నెత్తి చూడడంలేదు. వందల కొద్దీ ట్రిప్పులు లారీల మట్టి తరలిస్తూ సమయ పాలన లేకుండా ఇష్టం వచ్చినట్లు చెరువుల మట్టిని పరిశ్రమలకు తరలిస్తున్నారు. చెరువులో పెద్ద పెద్ద జెసిబిలతో బావులను తలపించేలా తోడుతూ ఉండడంతో చాలా చోట్ల సరదా కోసం చిన్న పిల్లలు, పెద్దలూ, చెరువులలో ఇంత పెద్ద గుంతలు ఉన్నాయని తెలియక మృతి చెందిన సంఘటనలు అనేకం. అలాంటి సంఘటనలు కొత్తగట్టు గ్రామంలో జరగకూడదని శనివారం మట్టి లారీలను అడ్డుకోవడం జరిగింది. ఈ లారీలు రాకపోకలు చేస్తున్న క్రమంలో రోడ్లు ధ్వంసం అవుతున్నాయి అని దుమ్ము ధూళి ఇళ్ళ మీద చేరి ఇబ్బంది అవుతుంది అని గ్రామస్తులు వాపోతున్నారు. లారీలను అడ్డుకున్నారనే విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివాదం కాకుండా చేసి తాత్కాలికంగా మట్టి రవాణాను ఆపడం జరిగింది. ఇప్పటికైనా అక్రమ మట్టి దందా కొత్తగట్టు గ్రామంలో ఆపకపోతే గ్రామస్తుల ఆగ్రహానికి గురి కావడం జరుగుతుంది అని సంబంధిత కాంట్రాక్టర్ కు హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేష్, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, గ్రామ పెద్దలు మధుకర్, చేరాలు, ప్రతాప్, వెంకటేష్ తదితరులు.

# మృతుడి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మెపా రాష్ట్ర కమిటీ

దుగ్గొండి, జూన్ 08 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా, దుగ్గొండి మండలం,తిమ్మంపేట గ్రామంలో బయ్యహొరాజు, అనిల్ ల మాతృమూర్తి భయ్యహొగౌరమ్మ ముదిరాజ్ అనారోగ్య కారణాల వలన శుక్రవారం రాత్రి మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మెపా (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి ముదిరాజ్ ల ఆధ్వర్యంలోహొహొ శనివారం నాడు బయ్య గౌరమ్మ ముదిరాజ్ పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇలాంటి ఆపద సమయంలో జాతి ఐక్యత గా ఉండి ఆపదలో ఉన్న వారికి అండగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల క్రిష్ణ,కుల పెద్ద మనిషి దండు రవి, మత్స్య శాఖ బాధ్యులు దండు రాజు, గంగరబోయిన్ నిరంజన్, దండు కరుణాకర్, మేక నవీన్, దండు రమేష్, మేక రమేష్, దండు కుమారస్వామి ముదిరాజ్ లతో గ్రామ ముదిరాజ్ లు పాల్గొన్నారు.



# బార్ అండ్ రెస్టారెంట్లలో అధికారుల తనిఖీలు

పెద్దపల్లి : జిల్లా కేంద్రంలోని బార్ అండ్ రెస్టారెంట్లను మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రమాకాంత్ మాట్లాడుతూ వర్షాకాలంలో హోటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు రెస్టారెంట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు దోమలు ఈగలు రాకుండా జాగ్రత్త వహించలని, అలాగే కుళ్లిన ఆహార పదార్థాలు నిలువ ఉంచకుండా ప్రతిరోజు శుభ్రమైన ఆహారాన్ని కస్టమర్లకు విక్రయించాలని అన్నారు అలాగే స్వచ్ఛమైన మంచినీటిని ప్రజలకు అందించాలన్నారు. హోటల్లో వ్యర్థ పదార్థాలను నిలువ ఉంచరాదని ప్రతిరోజు వచ్చే మా మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అందించాలని మీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు హోటల్ యజమానులు నాణ్యమైన ఆహారాన్ని అందించని ఎడల వారిపై జరిమానాలు, శాఖపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. పలు రెస్టారెంట్లలో స్వాధీనం చేసుకున్న కుళ్లిన వ్యర్థాలను మున్సిపల్ సిబ్బంది పాతిపెట్టడం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ సంపత్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు డి.రమాకాంత్, సురేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ లక్ష్మీనరసయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలపై కదం తొక్కిన విద్యార్థులు

### – ఇంటర్మీడియెట్ బోర్డు కార్యాలయం ముట్టడి
### – కార్పొరేట్ కాలేజీల ఆగడాలకు కళ్లెం వేయాలని డిమాండ్
### – ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిరసన

నాంపల్లి (హైదరాబాద్): రాష్ట్రంలో కార్పొరేట్ కాలేజీల ఆగడాలకు కళ్లెం వేయాలంటూ విద్యార్థులు కదం తొక్కారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఫ్ల ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు వేర్వేరుగా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు పోలీసుల బారికేడ్లను తోసుకుంటూ కార్యాలయంలోనికి చొచ్చుకెళ్లారు. ఈ క్రమంలో పోలీసులకు, విద్యార్థుల మధ్య తోపులాట జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు ప్రసంగిస్తూ.. కార్పొరేట్ కాలేజీలపై ఇంటర్ బోర్డ్ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని ఆరోపించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కార్యాల యం గేట్లపైకి ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షుడు రజనీకాంత్, ఇతర నాయకులతో కూడిన ప్రతినిధి బృందం ఇంటర్మీడియెట్ బోర్డ్ కమిషనర్ శృతి ఓజాను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో కార్పొరేట్



కళాశాలల అక్రమాలపై ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు నాగరాజు తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ నేతల అరెస్టు..రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఇంటర్ బోర్డ్ వద్ద ఆందోళనకు దిగిన ఏఐఎస్ఎఫ్ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. అక్కడి నుంచి బేగంబజార్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. సాయంత్రం వరకు పీఎస్ వద్ద ఉంచి వదిలిపెట్టారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ ఆధ్వర్యంలో కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించాలని, అనుమతులు లేని కళాశాలల జాబితాను బహిర్గతం చేయాలని కోరుతూ ముట్టడి నిర్వహించారు.

# దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాలకు భారీ వర్ష సూచన!

దేశ వ్యాప్తంగా రుతుపవనాలు చాలా వేగంగా విస్తరిస్తున్నాయి. ఇప్పటికే చాలా రాష్ట్రాల్లో వాతావరణం చల్లగా మారిపోయింది. ఇంకా కొన్ని రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో చెరువులు, నదులు పొంగిపోర్లుతున్నాయి. ఈ క్రమంలోనే రానున్న ఐదు రోజుల్లో మహారాష్ట్ర , కర్ణాటక లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు ఐఎండీ వివరించింది. అలాగే రాబోయే 2 రోజుల్లో భారత దేశంలోని పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కొనసాగే అవకాశాలున్నట్లు ఐఎండీ హెచ్చరించింది. గత కొంతకాలంగా వేడితో అల్లాడిపోయిన దేశ ప్రజలు.. వాతావరణం చల్లబడడంతో ప్రజలు చల్ల గాలుల నుంచి ఉపశమనం పొందుతున్నారు. ఈ క్రమంలోనే పలు రాష్ట్రాల్లో గత రెండు మూడు రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో భారీగా వర్షం కురుస్తుంది.

# తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు



రామన్నపేట, జూన్ 08 (తీన్మార్ న్యూస్): ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుంచి పడి గీతకార్మికుడికి గాయలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రామన్న పేట మండలం, నీర్నెముల గ్రామానికి చెందిన సుర్వి మురళి (49) రోజు వారి పనిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడడంతో శనివారం గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం నార్కట్పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. అతని ఆరోగ్య పరిస్థితులు గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మోడీ ఆత్మపరిశీలన చేసుకోవాలి

## సచిన్ పైలెట్ హాట్ కామెంట్స్

జైపూర్, జూన్ 8: లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 240 సీట్లు మాత్రమే రావడంతో ఎన్డీఏ కూటమితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. అయితే గత ఎన్నికల్లో బీజేపీ 303 సీట్లు సాధించగా.. ఈసారి 63 సీట్లు తగ్గాయి. ఓట్ల పరంగా చూస్తే.. 2019 ఎన్నికల్లో బీజేపీకి 37.7 శాతం ఓట్లు పొందగా.. ఈ ఎన్నికల్లో 36.56 శాతం ఓట్ల పడ్డాయి. అయితే కాంగ్రెస్ విషయంలో దీనికి విరుద్ధంగా ఉంది. గత ఎన్నికల్లో 52 సీట్లు మాత్రమే సాధించగా.. ఈసారి 99 సీట్లకు పెరిగాయి. ఓట్ల పరంగా.. గతంలో 19.70శాతం ఓట్లు రాగా, 2024లో 21.19శాతం ఓట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలపై బీజేపీపై కాంగ్రెస్ నేత సచిన్ పైలెట్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఈ ఫలితాలపై బీజేపీ ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. 2024 ఎన్నికల్లో బీజేపీపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, అందుకే ఆ పార్టీకి సీట్లు తగ్గాయని కాంగ్రెస్ నేత సచిన్ పైలెట్ అన్నారు. ఈ సందర్భంగా గతలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వ్యవహరించిన తీరును గుర్తు చేశారు. 1989 ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి 197 సీట్లు మాత్రమే వచ్చాయన్నారు. అయినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాజీవ్ గాంధీని ఇతర పార్టీలు కోరాయి. అయితే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అతను ఒప్పుకోలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు స్పష్టమైన మెజార్టీ ఇవ్వలేదని, ప్రజలు తీర్పు తనకు అనుకూలంగా ఉంటే.. ఇంకా మరిన్ని సీట్లు వచ్చేవన్నారు. అందుకే రాజీవ్ గాంధీ తర్వాతి స్థానంలో ఉన్న మరో పెద్ద పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని సూచించారని సచిన్ పైలట్ పేర్కొన్నారు. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 197 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. తర్వాతి స్థానంలో జనతాదళ్ పార్టీకి 143 స్థానాలు వచ్చాయి. ఈ సమయంలో ఏ పార్టీకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మెజార్టీ లేదు. అయితే ఆనాడు రాజీవ్ గాంధీ తిరస్కరించడంతో వీపీ సింగ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ 240 సీట్లు మాత్రమే వచ్చాయి. 272 మ్యాజిక్ ఫిగర్ దాటకపోయినా.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమితో కలిసి 293 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ఈ విషయంపై కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ గతంలో రాజీవ్ గాంధీ వదులుకున్నట్లే.. నరేంద్రమోదీ కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించకూడదని సూచించారు. కాగా, ఈ ఎన్నికల్లో బీజేపీ తర్వాత కాంగ్రెస్ 99 స్థానాలను సాధించిన సంగతి తెలిసిందే.

# మానవత్వం పరిమళించిన వేళ

## అనాథ వృద్ధురాలకు ఆర్థిక సహాయాన్ని అందించిన మానవత్వాన్ని

## చాటుకున్న వాసవి సేవాదళ్ సోషల్ మీడియా వేదిక

జగిత్యాల, సమస్య ఉందని తెలిస్తే చాలు తన వంతు సాయం చేసే వాసవి సేవాదళ్ సోషల్ మీడియా జగిత్యాల వాట్సప్ గ్రూపుల వేదిక నిర్వాహకులు ఏవివోపీఏ జిల్లా అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్ సామాజిక సేవకులు మరో మారు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ గ్రామంలో నివాస ఉంటున్న, నిరుపేద వికలాంగురాలు యాంసాని భాగ్యలక్ష్మి (55), తన భర్త (అంధుడు) 2007 వ సంవత్సరంలో మృతి చెందాడు... పిల్లలు లేరు, తల్లిదండ్రులు లేరు, నా అనే వారు ఎవరు లేరు, ఇల్లు లేదు, జాగా లేదు, ఒక కాలు లేదు, చేతిలో చిల్లి గవ్వ లేదు, తనకు బ్రతుకు దెరువు కోసం చేయూత అందించాలని కోరగా విషయం తెలుసుకున్న ఏవివోపీఏ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్ తాను నడిపిస్తున్న వాసవి సేవాదళ్ జగిత్యాల సోషల్ మీడియా వాట్సప్ గ్రూపుల ద్వారా పలువురికి ఆర్థిక సహాయం చేయాలని కోరగా గ్రూప్ సభ్యులు తక్షణమే స్పందించి రూపాయలు 70 వేలు నగదు పోగు చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా అడిషనల్ ఎస్పీ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ అడిషనల్ వినోద్ కుమార్ చేతుల వికలాంగురాలు యాంసాని భాగ్యలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా రాజేశుని శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో ఎంతోమంది ధనవంతులు ఉన్నారని కానీ ఇతరులకు సహాయం చేయాలని ఆలోచన అందరికీ ఉండదన్నారు.. నేటి తరంలో మనుషులలో స్వార్థం ఎక్కువైందని ఎంత సంపాదించిన సంతృప్తి లేదన్నారు.. మేము సంపాదించే సంపాదనలో కొంత భాగం అనాథ పిల్లలకు, నిరుపేదలకు, అభాగ్యులకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. అనంతరం అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జీవితంలో ఎన్ని ఆస్తులు, పస్తులు, సంపాదించిన కలగని సంతృప్తి పేదవారికి ఆపదలో ఉన్న వారితో ఆదుకొని సేవ చేసే వారి ముఖంలో కనిపించే చిరునవ్వు ఎంతో సంతృప్తిని కలిగిస్తోందన్నారు. నిరుపేద మహిళ వికలాంగురాలు బ్రతుకు దెరువు కోసం ఆర్థిక సాయం అందేలా కృషి చేసిన ఏఎస్పై రాజేశుని శ్రీనివాస్ ను ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు

# ఈ హైదరాబాద్ నగరానికి ఏమైంది..?

హైదరాబాద్: హైదరాబాద్‌లో కొత్త రకం డ్రగ్స్ వచ్చేసింది. అంతేకాదు డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠినమైన చర్యలు చేపడుతున్నా, డ్రగ్స్ మాఫియా ఆగడాలు కంటిన్యూ అవుతూనే ఉన్నాయి. తాజాగా ఎక్సైజ్ పోలీసులు మరోసారి హైదరాబాద్ లో డ్రగ్స్ ముఠా గుట్టురట్టు చేశారు.

కొత్త తరహా డ్రగ్స్ పై కన్నేసిన పెడ్లర్ల ఆటకట్ట చారు. అత్యంత ప్రమాదక రమైన కుష్, ఓజీ డ్రగ్స్‌ని పెడ్లర్ల నుంచిస్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ అధికారులు.. ముంబై నుంచి బెంగళూరు మీదుగా హైదరాబాద్ తరలించి విక్రయిస్తున్న గ్యాంగ్‌ని అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ లోని లాలగూడలో 10 లక్షల రూపాయలు విలువచేసే కుష్, ఓజీ డ్రగ్స్‌ను సీజ్ చేశారు. ఆఫ్రికా, అమెరికా దేశాల్లో ఎక్కువగా దొరికే కుష్ డ్రగ్ వల్ల లివర్, కిడ్నీ సమస్యలు తలెత్తుతాయని, ఈ డ్రగ్ వాడటం వల్ల ప్రాణాలు కూడా పోయిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. ఎక్సైజ్ అధికారులు ఈ కుష్, ఓజీ మందు ఆఫ్రికా, అమెరికాలో విరివిగా లభిస్తుందని.. ఇది చాలా ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. పెడ్లర్ల నుంచి డ్రగ్స్‌తో పట్టుకుని విచారిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. మరోవైపు హైదారాబాద్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న ఓ నైజీరి యన్‌ను, పోలీసులు అరెస్టు చేశారు. బెంగళూరుకి చెందిన ఒబాసి, నైజీరి యన్ నుంచి కొకైన్ తీసుకొచ్చి హైదరాబాద్‌లో పెడ్లర్ గా మారాడు. 2018లో కొకైన్ సరఫరా చేస్తుండగా గోల్కొండ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. కస్టమర్లకు టెలిగ్రామ్ ద్వారా డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నాడు. ప్రస్తుతం రాంసి నుంచి 16 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మీ పెరుమాళ్ వెల్లడించారు. లక్ష్మీపతి అనే మరో డ్రగ్ పెడ్లర్‌ను అరెస్టు చేశామని అతని వద్ద నుంచి 43 ఎల్ఎస్‌డీ బ్లాట్స్ స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ తెలిపారు.

# హత్యయత్నం కేసులో కిరాయి గుండాల అరెస్టు

సంగారెడ్డి: ప్లాట్ ను కబ్జా చేసి ఆక్రమించుకోవాలని ప్లాట్ యజమాని, కుటుంబ సభ్యులపై దాడి చేసి హత్య చేయాలని ప్రయత్నించిన ముఠా సభ్యులను పటాన్ చెరు పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేశారు.

సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావు పటాన్ చెరు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో వివరాలను వెల్లడించారు. పటాన్ చెరు మండలం ఇంద్రేశం లో ఎరుకలి పోచమ్మ కు చెందిన 200 గజాల ప్లాట్ ను నర్సాపూర్ కు చెందిన తిమ్మరెడ్డిగారి విభూషణ్ రెడ్డి, రాళ్లకత్వ గ్రామానికి చెందిన రొయ్యపల్లి గోపాల్ ఇద్దరూ కలిసి ఆ ప్లాట్ ను కబ్జా చేయాలనే దురుద్దేశ్యంతో నాగధర లక్ష్మణ్ వద్ద నుండి కొనుగోలు చేసి జాయింట్ రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారన్నారు. ప్రస్తుతం ప్లాట్ పొజిషన్ లో ఉన్న పోచమ్మను, ఆమె కొడుకును హత్య చేసి ప్లాట్ ను కబ్జా చేయాలనే దురుద్దేశ్యంతో హైదరాబాద్ కు చెందిన రౌడీషీటర్ కరణ్ సింగ్ అనే వ్యక్తితో కిరాయి మాట్లాడి గత నెల 31న కరణ్ సింగ్, ప్రతాప్ సింగ్, ఇంకా కొంతమంది కిరాయి రౌడీలతో కలిసి తిమ్మరెడ్డిగారి విభూషణ్ రెడ్డి, రొయ్యపల్లి గోపాల్ లు అట్టి ప్లాటు వద్దకు వచ్చి దాడి చేసి హత్యకు ప్రయత్నించారన్నారు. వారి నుంచి తప్పించుకుని పోచమ్మ, ఆమె కుటుంబీకులు అక్కడి నుండి పారిపోగా ప్లాట్ లోని బోర్ మోటార్ కేసింగ్ పైప్ ను విరగొట్టి, బోర్ మోటార్ లోకి రాళ్ళు సెంట్రింగ్ పైప్ లు వేసి బోర్ వెల్ ను రౌడీ షీటర్లు డ్యామేజి చేశారన్నారు. ఎరుకలి పోచమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పటాన్ చెరు పోలీసులు నిందితులను ఈ రోజు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపినట్లు ఏఎస్పీ సంజీవరావు వెల్లడించారు. వీరిపై నర్సాపూర్, అల్వాల్ పోలీస్ స్టేషన్లలోనూ కేసులు ఉన్నట్లు తెలిపారు.

# రెమ్యునరేషన్ విధానాన్ని మార్చాలి

## తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ నేతలు

## మధ్యాహ్న భోజన విరామ సమయంలో అధ్యాపకుల నిరసన ప్రదర్శన

జగిత్యాల: ఇంటర్మీడియట్ వార్షిక, సప్లిమెంటరీ పరీక్షల్లో విధులు నిర్వహించే సిబ్బందికి రెమ్యూనరేషన్ చెల్లించే విధానంలో మార్పులు చేయాలని డిమాండ్ చేస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ – 475 (టీజీజేఎల్ఏ) ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన చేపట్టారు.రెండు సంవత్సరాల క్రితం వరకు పరీక్షల్లో విధులు నిర్వహించిన సిబ్బందికి పారితోషకాన్ని వెంటనే అందించే వారని, అనంతరం సిబ్బంది బ్యాంక్ అకౌంట్ కి ఆన్లైన్ ద్వారా పేమెంట్ చేసే పద్ధతిని తీసుకువచ్చారని, దీనివలన రెమ్యూనరేషన్ చేతికి అందడం నెలల తరబడి ఆలస్యమై ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి పారితోషకం అందకపోవడంతో ప్రైవేట్, గెస్ట్ ఫ్యాకల్టీ సిబ్బంది అవస్థలు పడుతున్నారని రెమ్యూనరేషన్ బకాయిలను వెంటనే చెల్లించాలని, పాత పద్ధతిలో రెమ్యూనరేషన్ అందించాలని నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం ఇంటర్ బోర్డు నోడల్ అధికారి బి. .నారాయణ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొట్టాల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తినేని శ్రీనివాస్,కోశాధికారి చలిమల జయపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రచన, స్టేట్ కౌన్సిలర్లు కంకణాల శ్రీనివాస్, కాశ వేణి శ్రీనివాస్, సంఘ నాయకులు శ్రీహరి,
వంశీకృష్ణ,చంద్రశేఖర్, సంతోష్, ప్రసాద్, రమేష్, రతన్ సింగ్, నరసింగం, శ్రీకాంత్, వై. శ్రీనివాస్, భాస్కర్, సుమన్, బాలకృష్ణ రెడ్డి, అనిల్, చంద్రశేఖర్, ప్రశాంత్, శ్రీలత, మాధవి, సునీత, శిల్ప, క్రాంతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లపై ఇంటింటి సర్వే నిర్వహించాలని

## జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అధికారులను ఆదేశించారు..

సిద్దిపేట: సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ మొబైల్ అప్లికేషన్ పైన నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ముందుగా జిల్లా తరపున హైదరాబాద్ లో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్స్ చే ప్రొజెక్టర్ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మొబైల్ అప్లికేషన్ చేసే విధానం గురించి క్లుప్తంగా వివరించారు.ఈ మొబైల్ అప్లికేషన్ సర్వే కోసం జిల్లాలోని అయా గ్రామాలలో పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, ఇతరులను దాదాపు 1200 మందికీ రెండు స్టేషన్ లో, శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో సుమారు 2లక్షల17 వేల నల్ల కనెక్షన్లు ఉన్నాయి. ఈ సర్వే జిల్లాలో మిషన్ భగీరథ కనెక్షన్ ఎన్ని.? ఇతర నళ్ళ కనెక్షన్లు ఎన్ని.? నీరు వస్తున్న, నీరు రాని కనెక్షన్ల వివరాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం ముఖ్య ఉద్దేశం. ప్రతి ఆపరేటర్ ఇంటింటికీ తిరిగి నల్ల కనెక్షన్ చెక్ చేసి కుటుంబ సభ్యుల వివరాలను ఈ మొబైల్ అప్లికేషన్లో ఎంట్రీ చెయ్యాలి. సర్వే లొ తప్పనిసరి గా 2 పోటోగ్రాప్స్ 1నళ్ళ కనెక్షన్ పోటో 2 కుటుంబ యజమాని పోటో తీసుకోవాలి. ప్రతి ఆపరేటర్ రోజు 25 అప్లికేషన్లు 10 రోజుల పాటు చెయ్యాల్సి ఉంటుంది. ఈ సర్వే అత్యంత పారదర్శకంగా పూర్తి చెయ్యాలి. మున్సిపాలిటీ లొ ఇంటింటి కి ఎక్కవ కనెక్షన్లు ఉన్న యెడల కుటుంబంలో సభ్యుల వివరాలతో కూడిన విధంగా ఇంటి యజమానులు వివరాలను ఎంట్రీ చెయ్యాల్సి ఉంటుంది. ఒక కనెక్షన్ కి ఒకరి వివరాలు మాత్రమే అప్లోడ్ అవుతాయి. రెండో కనెక్షన్ కి కుటుంబం లోవారసుల వివరాలను అప్లోడ్ చెయ్యాలి. మున్సిపాలిటీ లలో మున్సిపల్ కమిషనర్లు, మెజర్ పంచాయతీలలో ఎంపిడిఓ, ఎంపిఓ మానిటర్ చెయ్యాలి. ఈ సర్వేను విజయవంతం గా పూర్తి చెయ్యాలని అధికారులనుఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ రమేష్, డిపిఓ దేవకి దేవి, మిషన్ భగీరథ ఎస్ఇ శ్రీనివాస్ చారి, ఈఈ గిరిధర్ మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# చేప ప్రసాదం పంపిణీలో విషాదం.. క్యూ లైన్ లో నిలబడ్డ వ్యక్తి మృతి..

చేప ప్రసాదం పంపిణీలో విషాదం జరిగింది. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదం కోసం క్యూ లైన్ నిలబడ్డ వ్యక్తి సొమ్మసిల్లి కిందికి పడిపోవడంతో స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గంటల వ్యవధిలోనే ఆ వ్యక్తి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి నిజామాబాద్ జిల్లావాసిగి గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతిని కుటుంబ సభ్యులకు ఈ ఘటనపై సమాచారం ఇచ్చేందుకు దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. నాంపల్లిలో నిన్న సాయంత్రం నుంచే చేప మందు కోసం నాంపల్లి ఎగ్జిబిషనల్ కు పెద్ద సంఖ్యలో తెలుగు రాష్ట్రాల ప్రజలు తరలి వచ్చారు. టోకన్ల కోసం క్యూ లైన్లో నిలబ్బారు. అయితే చేప ప్రసాదం కోసం క్యూ లైన్ లో నిలబడిన వ్యక్తి ఒక్కసారిగా కిందికి పడిపోవడంతో అక్కడున్న వారు తట్టి లేపిన ఆ వ్యక్తిలో చలనం లేకపోవడంతో స్థానికులు అక్కడే వున్న పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడకు చేరుకున్న మహిళా పోలీసు సృహతప్పిన వ్యక్తిపై నీళ్లు చల్లింది. వ్యక్తి స్పందించలేదు. సీపీఆర్ చేసిన ఫలితం కనిపించకపోవడంతో అంబులెన్స్ ను పిలిపించారు. వెంటనే అక్కడి నుంచి కేర్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. అయితే సొమ్మసిల్లి పడిపోయిన వ్యక్తితో ఎవరు వచ్చారు? నిజామాబాద్ నుంచి ఆ వ్యక్తి ఒక్కడే వచ్చాడా? అనే దానిపై ఆరా తీస్తున్నారు. అయితే చేప మందుతో ఆస్తమా లేకుండా చేసుకుందామని వచ్చిన వ్యక్తి కానరాని లోకానికి వెళ్లిపోయాడు అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు నిలబెట్టుకునేందుకు వస్తే.. వ్యక్తే మృత్యువాత పడ్డాడని కన్నీరుమున్నీరయ్యారు. వ్యక్తి మృతితో అధికారులు అప్రమత్తమయ్యారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎవరికైనా ఆరోగ్యం బాగాలేదనిపిస్తే వారు నిలబడిన చోటే సేదతీరాలని తెలిపారు.

# క్రీడాలతో మానసిక ఉల్లాషం

## -యుద్ధ ప్రాతిపదికన మినిస్టేడియం పనులు

## -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ: క్రీడాలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ఉంటుందని ప్రభుత్వ విప్ ,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం వేములవాడ పట్టణంలో టీయూడబ్ల్యూజే143 ప్రెస్ క్లబ్ సౌజన్యంతో సాయి క్రికెట్ టీం వారి ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా స్థాయి మెగా క్రికెట్ పోటీలను ప్రభుత్వ విప్ ప్రారంభించారు.వారు మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు.గ్రామాల్లో గతంలో కబడ్డీ కోకో వాలీబాల్ వంటి క్రీడలను ఆడే వాళ్ళమన్నారు.నేడు ఆధునిక ప్రపంచంలో క్రికెట్ విశ్వవ్యాప్తంగా అందరూ ఆదరిస్తున్నారని అన్నారు. క్రీడలు ఆడటడం వలన సమస్యలను అధిగమించే ఒక శక్తి ఏర్పడుతుంది,క్రీడాకారుల మధ్య ఒక స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు.యువత గ్రామాల్లో క్రికెట తో పాటు ఇతర క్రీడల్లో రాణించాలని అన్నారు.మన ప్రాంతంలోని క్రీడాకారులకు ఉపయోగపడేల అసంపూర్తిగా ఉన్న మిని స్టేడియాన్ని యుద్ధ ప్రతిపాదికన త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.గత కాంగ్రెస్ పార్టీ హయాంలో నిధులు మంజూరు అయ్యాయన్నారు.మినీ స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన క్రీడ సామాగ్రిని అందుబాటులోకి తెస్తాం అన్నారు.వేములవాడ పట్టణ యువకులకు క్రికెట్ ఆడటానికి మైదానం కావాలంటే మర్రిపెల్లి ప్రాంతంలో మైదానానికి స్థల పరిశీలన జరుగుతుందన్నారు. ప్రభుత్వంఅన్ని గ్రామాల్లో ఓపన్ జిమ్ లను ఏర్పాటు చేస్తుందన్నారు.దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉందని చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దన్నారు.రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్,గంజాయి రహిత రాష్ట్రంగా మారుస్తోందన్నారు.క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.సీనియర్ పాత్రికేయులు లాయక్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రఫీ,మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్,కాంగ్రెస్ నాయకులు సాగరం వెంకటస్వామి చిలక రమేష్ కనికర రాకేష్ తోట లహరి పుల్కం రాజు ముప్పిడి శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ప్రారంభం

హైదరాబాద్, జూన్ 8: ఎన్నికల కోడ్‌తో తాత్కాలికంగా వాయిదా పడ్డ ప్రజావాణి పునఃప్రారంభమైంది మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో అర్జీలు స్వీకరించారు.తెలంగాణ రాష్ట్రంలో జూన్ 7 శుక్రవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం పునఃప్రారంభమైంది. లోక్ సభ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ వల్ల ఈ కార్యక్రమం తాత్కాలిక వాయిదా పడింది. ఎన్నికల కోడ్ ముగియడంతో తిరిగి ప్రారంభించనున్నారు అధికారులు. ఈ విషయాన్ని ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి వెల్లడించారు. లోక్ సభ ఎన్నికల కోడ్ వల్ల మార్చి 16 నుంచి ప్రజావాణి అర్జీల కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడింది. ప్రజావాణి అర్జీల స్వీకరణ కార్యక్రమం హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో ప్రతి వారం మంగళ, శుక్ర వారాల్లో కొనసాగుతుందని చిన్నారెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు తమ సమస్యలను అర్జీల ద్వారా ప్రజావాణిలో అందజేయాలని చిన్నారెడ్డి కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇప్పటికే ఈకార్యక్రమానికి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ప్రజల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన ఫిర్యాదుల మేరకు చర్యలు చేపట్టారు అధికారులు. పలు శాఖల్లో దాడుల చేశారు. ఇవాళ జరిగే ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి, పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులు తెలిపారు. ఇక ప్రజావాణి స్టేట్ నోడల్ ఆఫీసర్ గా రాష్ట్ర మున్సిపల్ డైరెక్టర్ దివ్య వ్యవహరిస్తున్నారు. మరోవైపు ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన వినతులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని కలెక్టర్ కలెక్టర్లు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, ప్రాజెక్టుల మరమ్మతుల నివేదికలు తదితర వివరాలపై వెంటనే నివేదిక సమర్పించాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు.

# జోసా కౌన్సెలింగ్ కు అంతా సిద్ధం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఐఐటీలు, ఎన్ఐటీలు, ట్రిపుల్ఐటీలు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే ఇతర సాంకేతిక విద్యాసంస్థల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాలు త్వరలో విడుదలవనున్నాయి. ఇందులో ర్యాంకు సాధించిన వారికి జోసా కౌన్సెలింగ్ ద్వారా సీట్లను కేటాయిస్తారు. ఇందుకు సంబంధించి జాయింట్ సీట్ అలకేషన్ అథారిటీ (జోసా) కౌన్సెలింగ్ షెడ్యూల్ గురువారం (జూన్ 6) విడుదలైంది. జోసా కౌన్సెలింగ్ మొత్తం 44 రోజుల పాటు కొనసాగనుంది. జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు జూన్ 9వ తేదీన విడుదలవు తాయి. ఆ మరుసటి రోజు అంటే జూన్ 10 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఆ రోజు రుసుం చెల్లించాల్సి ఉంటుంది. జూన్ 17వ తేదీ వరకు అర్హత సాధించిన విద్యార్థులకు రెండు సార్లు నమూనా కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. వీటిద్వారా విద్యార్థులు తమ ర్యాంకుకు ఎక్కడ సీటు లభిస్తుందో తెలుసుకోవచ్చన్నమాట.జోసా కౌన్సెలింగ్ మొత్తం 5 విడతల్లో నిర్వహించనున్నట్లు కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది. జులై 23వ తేదీతో ఐదో విడత సీట్ల కేటాయింపు పూర్తవుతుంది. జోసా కౌన్సెలింగ్‌లో ఈసారి మొత్తం 121 విద్యాసంస్థలు పాల్గొననున్నాయి. జోసా చివర విడత సీట్ల కేటాయింపు జులై 17వ తేదీతో ముగుస్తుంది.ఆ తర్వాత మిగిలిపోయిన సీట్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ జరుపుతారు. ఈ ప్రక్రియ జులై 26వ తేదీతో ముగుస్తుంది.

జోసా కౌన్సెలింగ్ 2024 షెడ్యూల్ ఇదే..

జూన్ 18– తొలి విడత కౌన్సెలింగ్ కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్ల నమోదు

జూన్ 20 సీట్ల కేటాయింపు

జూన్ 27 రెండో విడత సీట్ల కేటాయింపు

జులై 4 మూడో విడత సీట్ల కేటాయింపు

జులై 10 నాలుగో విడత సీట్ల కేటాయింపు

జులై 17 ఐదో విడత సీట్ల కేటాయింపు

# ఉచిత మెగా ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన..!

**సుదూర ప్రాంతల్లో ఉన్న ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఉచిత ఆరోగ్య శిబిరం**

**వీర్నపల్లి మండల పరిధిలోని సుమారు 800 మందికి ఆరోగ్య పరీక్షలు..**

**ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల: కమ్యూనిటి పోలీసింగ్ లో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ కావడానికి, జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతల్లో ఉండే ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని మెరుగైన వైద్య సేవలు అందించడమే, లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఐఎంఏ సిరిసిల్ల, అశ్విని హాస్పిటల్ వారి సహకారంతో వీర్నపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతాల్లో ఉండే ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని వారికి సత్వరమే వైద్యం సేవలు అందించడమే లక్ష్యంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసి నిపుణులు అయిన డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో కంటి, దంత, గైనకాలజిస్ట్, న్యూరో, జనరల్ ఫిజీషియన్ ,జనరల్ సర్జన్ ,అర్థోపెడిక్, పిల్లల వైద్య నిపుణులు, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు ముందుగా వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం చికిత్సలు అందించ్చడం జరిగిందని, ఆరోగ్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరానికి హాజరైన చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరికీ భోజన, రవాణా వసతులు కల్పించడం జరిగిందన్నారు.ప్రజలకు పోలీస్ సేవలు మరింత దగ్గర అవ్వడానికి పోలీస్ ఉన్నది ప్రజా భద్రత కోసమే అనే నమ్మకం కలగడం కోరకు కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అందులో భాగంగా గతంలో వీర్నపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల యువతకు స్పోర్ట్స్ కిట్స్ అందజేయడం జరిగిందన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగు పడ్డాయని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియొగం చేసుకోవాలన్నారు. యువత చెడు మార్గాల వైపు మరలకుండా చూసుకునే బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందని, గంజాయి అలవాటు పడిన వారి వివరాలు అందించాలని వారికి నిపుణులు అయిన వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి సహకరించి బారి ఎత్తున పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేపించుకున్న ప్రజలను అభినందించిన జిల్లా ఎస్పీ ఉచిత మెగా వైద్య శిబిరానికి పిలువగానే సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట్ నుండి వచ్చిన వైద్య బృందానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ ఐ రమేష్ ,డాక్టర్లు సత్యనారాయణ, అభినయ్, సునీల్ కుమార్ ఆర్థోపెడిక్, రవి కిరణ్ జరల్ సర్జన్, అవనిగైనకలజిస్ట్, అమిత జనరల్ ఫిజిసియన్ , ఓబులేసు పిల్లల వైద్య నిపుణులు, గోపి కృష్ణదంత వైద్య నిపుణులు, అజిత్ కుమార్ ఊపిరితిత్తుల వైద్య నిపుణులు, కార్తిక్ కంటి వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్మన్ భాష శిక్షణ కోసం దరఖాస్తులు

**జిల్లా ఉపాధి అధికారి తిరుపతిరావు**

పెద్దపల్లి: రాష్ట్ర ప్రభుత్వం కార్మిక, ఉపాధి, శిక్షణ కర్మాగారాల శాఖ ద్వారా రిజిస్టరైనా తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్), ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజెన్సీ మధ్య కొనసాగుతున్న ట్రిపుల్ విన్ పార్టనర్ షిప్ లో భాగంగా జర్మన్ భాష శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు బుధవారం తెలిపారు. జర్మనీలో రిక్రూట్ అయ్యే నర్సుల కోసం జూన్ 10 లోగా జర్మన్ భాషా శిక్షణ లో ప్రత్యేక స్క్రీనింగ్, ఎన్రోల్మెంట్ ప్రోగ్రాం కోసం దరఖాస్తు చేసుకోవాలని, జిఎన్ఎమ్, బిఎస్సి కోర్సు చేసి ఉండి 21 నుండి 38 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉన్నవారు, తెలంగాణలో గుర్తింపు పొందిన కళాశాలల నుండి నర్సింగ్, ఐసీయూ, జెరియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, సైకియాట్రి, కార్డియాలజీ, నియోనాటల్, సర్జికల్ వార్డు మొదలగు వాటిలో కనీసం 3 సంవత్సరాల ప్రొఫెషనల్, క్లినికల్ పనిచేసిన అనుభవం కలిగిన వారితో పాటు జర్మన్ భాష నైపుణ్యం కలిగిన వాళ్ళు కూడా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ బి-1 భాషా శిక్షణను భారతదేశంలో విజయ వంతంగా పూర్తి చేసిన తర్వాత జర్మనీలో నర్సింగ్ అసిస్టెంట్ గాను, జర్మనీలో బీ-2, గుర్తింపు పరీక్షను క్లియర్ చేసిన తర్వాత రిజిస్టర్డ్ నర్స్ గా ప్రమోట్ చేయబడతారని, కనీస జీతం 2300-2800 యూరోలు, ఓవర్ టైం అలవెన్సులు మినహాయించి ఇవ్వనున్నట్లు తెలిపారు. జర్మనీ భాషపై ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని, భాషా పరీక్ష విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత ఎ-2 పరీక్షలు క్లియర్ చేసిన తర్వాత 250 యూరోలు, బి-1 పరీక్షను క్లియర్ చేసిన తర్వాత 250 యూరోలు స్టైఫండ్ చెల్లించబడుతుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు టామ్ కమ్, జర్మన్ భాగస్వామ్యం ద్వారా వీసా, ఇమిగ్రేషన్ ప్రక్రియ, వన్-వే విమాన టికెట్లు ఉచితంగాఅందించబడతాయని, ఇతర వివరాలకు 99088 30438, 89190 47600, 70323 79066, 84999 90304 నందు సంప్రదించాలని, తో పాటు టామ్ కామ్ మొబైల్ యాప్ నీ సందర్శించాలని జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు తెలిపారు.

# సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలి**

**ఏసిపి ఎం. వెంకటరమణ**

కమాన్ పూర్( గోదావరిఖని ): ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగరుకత దివాస్ ను పురస్కరించుకుని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ) ఆదేశాల ప్రకారం సైబర్ క్రైమ్ డిసిపి వెంకటరమణ మరియు ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆర్జీ వన్ పరిధిలోని ఒసిపి 5 మైన్ వద్ద ఏర్పాటు చేసిన సైబర్ నేరాలపై సింగరేణి కార్మికులకు అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపి రమణ మాట్లాడుతూ.... సాదారణగా ప్రజలు అత్యాశ, అమాయకత్వం వలన సైబర్ నేరాలకు గురి అవుతున్నారని అనారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్ళు ఎన్నో రకాలుగా అమాయక ప్రజల నగదును దోచుకుంటున్నారని, సైబర్ నేరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతి జిల్లాలో సైబర్ నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు.మహిళలను ఎరచూపి వీడియో కాల్స్ ద్వారా బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు దోచుకుంటున్నారని ఇలాంటి వాటిపై వ్యక్తిగతంగా అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు. ఈ మధ్యకాలంలో పిల్లలు, యువత ఆన్లైన్ యాప్ ల ద్వారా లోన్లు తీసుకొని ఆ డబ్బులతో రమ్మీ గేమ్, ఇతర ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ మోసపోతూ ప్రాణాలు తీసుకుంటున్నారని మీ పిల్లలు మోసపోకుండా తగిన జాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకోవాలని, వారి ప్రవర్తన మరియు మొబైల్ ఉపయోగం పై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు తమ బంధువులు, స్నేహితులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పిస్తూ బాధ్యతగా మెలగాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బును ఎవరో తెలియని నేరస్థుడు సాంకేతికతను, ప్రజల అమాయకత్వాన్ని ఉపయోగించుకొని సైబర్ నేరగాళ్ల రూపంలో దోచుకుంటున్నారని అన్నారు. ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి యుండి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏదైనా సైబర్ నేరగాని చేతిలో మోసపోయిన వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో డి.ఎస్.పి. వెంకటరమణ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, కానిస్టేబుల్ కుమార్, శ్రారీనివాస్, డిజి ఎం రామస్వామి మేనేజర్ అనిల్, సేఫ్టీ అధికారి పొనుగోటి శ్రీనివాస్ సింగరేణి కార్మికులు అధికారులు పాల్గొన్నారు.

# సమర్థవంతమైన విధులు ద్వారానే అద్భుత ఫలితాలు

**ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయం**

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

జగిత్యాల: జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఇన్సిడెంట్ ఫ్రీ గా లోక్ సభ ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

అన్నారు... స్థానిక విరుపాక్షి గార్డెన్ జిల్లా పోలీసుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ హాజరై ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధుల నిర్వహణలో అధికారులు, సిబ్బంది శ్రమించిన తీరు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన రోజు నుండి పోలింగ్ ముగిసే వరకు అధికారుల, సిబ్బంది క్రమశిక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించడం వల్లే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది అన్నారు. అవసరమైన ప్రదేశాల్లో చెక్ పోస్టు ఏర్పాటు చేసే తనిఖీ లు చేయడం ద్వారా అన్ని రకాల అక్రమ తరలింపులు అడ్డుకోవడం సాధ్యమైందని అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహణ లో కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేశారు..ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్ , భీమ్ రావు ,డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వర రావు,డీసీఆర్బీ,ఎస్బీ,సీసీఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, నాగేశ్వర రావు, లక్ష్మీనారాయణ ,రఫీక్ ఖాన్, సి.ఐలు వేణుగోపాల్,రామ్ నరసింహా రెడ్డి,రవి,సురేష్ ,నవీన్,ఆర్ఐ లు జనీమియ, రామక్రిష్ణ,వేణు, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేషన్ ఎన్నికల్లో భారీగా చెల్లని ఓట్లు

వరంగల్, జూన్ 8: వాళ్లంతా విద్యావంతులే.. డిగ్రీ, పీజీ చదివిన ఉన్నత విద్యావంతులు. పట్టభద్రులందరికీ అన్ని విషయాల పట్ల అవగాహన ఉంటుందని భావిస్తుంటారు. కానీ, ఓ విషయంలో వాళ్ళందరూ ఫెయిలయ్యారు. ఫెయిల్ అయ్యారంటే చదువులో కాదు.. ఓటు వేసే విషయంలో వీళ్లంతా ఫెయిల్ అయ్యారు. గ్రాడ్యుయేట్ ఉప ఎన్నికలో తమ ఓటు హక్కును సక్రమంగా వేయలేకపోవడంతో చెల్లని ఓట్లుగా పోలయ్యాయి. ప్రజాస్వామ్యానికి పునాదిగా భావించే ఓటు హక్కును వినియోగించుకునే విషయంలో ఎన్నికల సంఘం, ఎన్నికల అధికారులు అనేక రకాలుగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్యత ఓటువేసే విషయంలో ఎన్నికల సంఘం పెద్ద ఎత్తున ప్రచారం చేసినా పట్టభద్రులు సరిగా ఓటువేయలేకపోయారు. గ్రాడ్యుయేట్లు ఓట్లు ఎలా వేయాలనే అంశంపై అటు ఎన్నికల కమిషన్ అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ఎన్నికల అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశారు. పోటీచేసిన అభ్యర్థులు కూడా తమ వంతు ప్రయత్నం చేశారు.నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఏకంగా 25,877 ఓట్లు చెల్లకుండా పోయాయి. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ప్రధాన అభ్యర్థులతో సమానంగా చెల్లని ఓట్లే ఐదో స్థానంలో ఉన్నాయి. పట్టభద్రులకు ఓటు వేయడంలో ఫెయిల్ కావడంతో మొదటి ప్రాధాన్యత ఓట్లతో అభ్యర్థుల గెలుపు అవకాశాలకు దూరమయ్యారు. గెలుపు అవకాశాలను దూరం చేసిన చెల్లని ఓట్లు.. ఈ నియోజకవర్గంలో 46,300 పట్టభద్రుల ఓట్లు ఉండగా 3,36,013 ఓట్లు పోలయ్యాయి. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యే సరికి ఏకంగా 25,877 ఓట్లు చెల్లకుండా పోయాయి. మొదటి ప్రాధాన్యత ఓట్లలో తీన్మార్ మల్లన్న (కాంగ్రెస్) 1,22,813 ఓట్లు, రాకేశ్ రెడ్డి(బీఆర్ఎస్) 1,04,248 ఓట్లు, ప్రేమేందర్ రెడ్డి(బీజేపీ) 43,313 ఓట్లు, అశోక్ కుమార్ (స్వతంత్ర) 29,697 ఓట్లు రాగా ఐదో స్థానంలో 25,877 చెల్లని ఓట్లు వచ్చాయి. ప్రధాన అభ్యర్థులైన ప్రేమేందర్ రెడ్డి, అశోక్ కుమార్?కు వచ్చిన ఓట్లతో సమానంగా చెల్లని ఓట్లు బయట పడటం ఎన్నికల అధికారులను విస్మయానికి గురిచేసింది.మొదటి ప్రాధాన్యత ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు వచ్చిన మెజారిటీ 18,565 ఓట్లు ఉండగా, అంతకంటే ఎక్కువ సంఖ్యలో చెల్లని ఓట్లు ఉండడంతో ప్రధాన అభ్యర్థులకు మొదటి ప్రయారిటీ ఓట్ల ద్వారా విజయావకాశాలు దూరమయ్యాయి.

# ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**పార్లమెంట్ ఎన్నికల ఫలితాల పై సమీక్ష సమావేశం నిర్వహించిన కృష్ణారావు**

కోరుట్ల, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత నెల 13న జరిగిన పార్లమెంటు ఎన్నికల ఫలితాలు బుధవారం వెలువడగా కోరుట్ల సెగ్మెంట్ ఫలితాలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించారు.. పట్టణంలోని జువ్వాడి భవన్ లో కోరుట్ల మండల స్థాయి కార్యకర్తలు వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు పార్టీలో వివిధ హోదాలో ఉన్న నాయకులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో పోటీ చేసిన ధర్మపురి అరవింద్ ఆ ఎన్నికలలో తాను డబ్బులు పంపిణీ చేయక ఓడిపోయానని ఎన్నికల అనంతరం ప్రకటించారని మరి ఈరోజు ఎన్ని డబ్బులు పంపిణీ చేసి గెలిచారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.. కోరుట్ల శాసనసభ్యుడు ఆరు మాసాల కింద ఎన్నికై ఈరోజు నియోజకవర్గంలో తన పార్టీని మూడవ స్థానానికి దిగజార్చుకున్నాడని బిజెపితో బీఆర్ఎస్ పార్టీ కుదుర్చుకున్న చీకటి ఒప్పందంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ బిజెపికి ఓట్లు వేయించి ధర్మపురి అరవింద్ గెలుపుకు కారణమయ్యారని అన్నారు..

జీవన్ రెడ్డి లాంటి మంచి నాయకుడు పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైతే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తాము భావించామని అన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నదని మునుముందు మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని కార్యకర్తలు ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం,జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు ఎండి.వసీమ్,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ,ఎంపీటీసీ సభ్యుడు కృష్ణారెడ్డి,జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శంకర్ గౌడ్, కేడీసీసీ మాజీ డైరెక్టర్ నాగనూరి గంగాధర్ గౌడ్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రామచంద్ర రావు, మాజీ సర్పంచులు నరసయ్య , రమేష్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు సాదిక్, మాజీ ఉపసర్పంచ్ రంజిత్ రెడ్డి, ధనని లక్ష్మణ్, మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# బీజేపీతో బీ అర్ ఎస్ కుమ్మక్కు కావడంతోనే సికింద్రాబాద్ లో ఓటమి

హైదరాబాద్: బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు కావడంతో సికింద్రాబాద్ లో కాంగ్రెస్ ఓడిపోయిందని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఓడినా కాంగ్రెస్ కార్యకర్తల పోరాట స్ఫూర్తి అమోఘం. బంజారాహిల్స్ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన వారందరికీ కృతజ్ఞతలు.. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలు.నాయకుల పోరాట స్ఫూర్తికి శిరస్సువంచి నమస్కరిస్తున్నాను. పార్లమెంట్ పరిదిలో నా కోసం ఎంతో కష్టపడి పనిచేసిన రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, పార్టీ నేతలు వీ హనుమంత రావు, అంజన్ కుమార్ యాదవ్, అజారుద్దీన్ తదితరులలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

సికింద్రాబాద్ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగురవేయలన్న లక్ష్యంతో ఎన్నికల్లో ప్రతి ఒకరు శక్తి వంచన లేకుండా పని చేసారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమే. నమ్మిన పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేయడమే ముఖ్యం. ఈ ఎన్నికల్లో ఓడినా కార్యకర్తల పోరాట స్ఫూర్తి రానున్న రోజుల్లో పార్టీ పటిష్టతకు దారి చూపింది. కాబట్టి ఎవరూ నిరాశ చెందవద్దు కాంగ్రెస్ పార్టీ లో క్రమశిక్షణ గలిగిన సైనికుడిలా పార్టీ ఆదేశం మేరకు పార్లమెంట్ బరిలో దిగాను. కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలలో ఉన్న అభిమానం, నా పట్ల ప్రేమ, ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంపై విశ్వాసం కారణంగా పెద్ద ఎత్తున ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికారు. అతి తక్కువ మెజారిటీ తో ఓడిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఎన్నికలకు ముందే నేను చెప్పాను.. బీజేపీ బీ అర్ ఎస్ కలిసి పనిచేస్తున్నాయి అని.. ఫలితాల తర్వాత ఈ విషయం స్పష్టవుతోంది. అన్ని నియోజకవర్గాల్లో బీ అర్ ఎస్ పార్టీ ఓట్లు మొత్తం బీజేపీకి వేయించారు. బీజేపీ కోసం బీ అర్ ఎస్ పార్టీని చంపుకున్నరు. బీజేపి,బి అర్ ఎస్ లోపాయికార ఒప్పందం వల్లనే కాంగ్రెస్ ఓటమి పాలైంది. హేమ హేమీలు అని చెప్పుకున్న హైదరాబాద్ జిల్లా బీ అర్ ఎస్ ప్రజాప్రతినిధులు బి జె పి కోసం పని చేసారు అని ఆయా నియోజకవర్గాల్లో బి అర్ ఎస్ ఓట్లు వచ్చిన దానితో తెలుస్తోంది. సికింద్రాబాద్ లో ఓటమి పాలైనా నైతిక విజయం మనదే. మరోసారి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు. పార్లమెంట్ పరిదిలో కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలబడి రానున్న రోజుల్లో మరింత మెరుగైన ఫలితాల కోసం ప్రయత్నిద్దమని అన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల: చెట్లను పెంచడం సామాజిక బాధ్యతగా చూసినప్పుడే భావితరాలకు కాలుష్యరాహిత సమాజాన్ని అందించగలం, సిరిసిల్ల పట్టణ కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సైకిల్ ర్యాలీ, సిరిసిల్ల పట్టణంలోని రగుడు చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు సాగిన సైకిల్ ర్యాలీలో పాల్గొని మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు, సిబ్బంది, యువకులు, ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ

పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోని చెట్లను పెంచడం ద్వారా భావితరాలకు కాలుష్యరాహిత సమాజాన్ని అందిగలమని అన్నారు. స్వచ్ఛమైన అహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయడం గురించి మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఎక్కడైతే పచ్చదనం ఉంటుందో అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని, ఫలితంగా అక్కడ ఉండే వారి యొక్క ఆలోచన విధానం కూడా మారుతుందని అన్నారు. ప్రకృతి మనకు ఎంత ముఖ్యమైనదని, ప్రకృతి తరువాతనే జీవకోటి భూమి పైకి వచ్చిందన్న విషయం చరిత్ర చెప్పిన సత్యం అని అన్నారు. భూమండలం పై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణ వాయువు అయిన ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు, విపత్తుల సమయం లో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని, భూమి మీద పశుపక్షాదుల నివాసం చెట్లేనని, మానవ జీవన విధానంలో చెట్ల పాత్ర ఎంతో ముడిపడి ఉందని అన్నారు. మొక్కలు మానవ జీవ కోటికి ప్రాణధారము అనీ భూ భాగములో జీవ కోటికి అత్యంత అవసరము అయిన వాటిలో మొక్కలు ప్రధానమైనవి అనీ ప్రతి ఒక్కరూ తమ వంతు భాద్యతగా నాటిన మొక్కలను ఖచ్చితంగా రక్షించాలని తెలియజేసారు. సైక్లింగ్ , వ్యాయమం చేయడం వల్ల ఆరోగ్యవంతమైన శరీరాన్ని పొందవచ్చునని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఒక గంట సేపు సైక్లింగ్ ,వ్యాయమం చేయాలని ఎస్పీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్రాచరి, సిఐ లు రఘుపతి, శ్రీనివాస్ గౌడ్,వీరప్రతాప్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఆర్ఐ లు యాదగిరి, రమేష్, ఎస్ఐ లు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఆర్ట్ ఫెస్టివల్ ను ప్రారంభించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్: గుడిమల్కాపూర్ లోని కింగ్స్ కోహినూర్ కన్వెన్షన్ సెంటర్ లో ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ ను పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. కళా ప్రియులైన హైదరాబాద్ వాసులను అలరించేందుకు మూడు రోజుల పాటు ఇండియా ఆర్ట్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రాజేంద్ర పాటిల్, ఎం వి రమణ రెడ్డి, దివ్య రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ప్రతీ యేటా ముంబై, బెంగళూరు నగరాలలో నిర్వహించే అతి పెద్ద అయినా ఈ ఆర్ట్ ఫెస్టివల్ మొదటి సారి హైదరాబాద్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుడ్డి మల్కాపూర్ లోని కింగ్స్ కోహినూర్ కన్వెన్షన్ సెంటర్ లో మూడు రోజుల పాటు ప్రదర్శన ఉంటుందని చెప్పారు. దేశ వ్యాప్తంగా 250 మంది కళాకారులు, 30 ఆర్ట్ గ్యాలరీలు, 3500 కళాఖండాలను కళాప్రియులను అలరించేలా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఒకే చోట ప్రముఖ కళాకారులు వేసిన చిత్రాలును ఆకాటుకుంటున్నాయని అని అన్నారు.

# ప్రతి బాలిక పాఠశాలలో అడ్మిషన్ పొందేలా ప్రత్యేక శ్రద్ధతో బడి బాట నిర్వహించాలి..!

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**బాల కార్మికులను గుర్తించి వెంటనే వారిని పాఠశాలల్లో విద్యార్థులుగా నమోదు చేయాలి**

**పాఠశాలల్లో బాలికల విద్యార్థినుల డ్రాప్ ఔట్ నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు,**

**జిల్లా వ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల చిన్నారుల సంపూర్ణ వివరాల నివేదికను సమర్పించాలి**

**బడి బాట కార్యక్రమ నిర్వహణపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో పాఠశాలలో బాలికల నమోదు శాతం పెంపొందించడం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి బాలిక తప్పనిసరిగా పాఠశాలల్లో ఎనరోల్ అయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో బడిబాట కార్యక్రమం నిర్వహణ పై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలల్లో విద్యార్థులుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా బాలికల ఎనరొల్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలు ఎక్కడ డ్రాప్ ఔట్ కాకుండా చూడాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సైతం బడిబాట కార్యక్రమంలో పాల్గొంటూ బాలికలు ఎక్కడ విద్యకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట బాలికల తల్లిదండ్రులకు విద్య ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. బాలికలు పదవ తరగతి ముగిసిన తర్వాత కూడా ఇంటర్ చదివేల వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మండల సూపర్వైజర్ వారి పరిధిలో గల బాలికల పై శ్రద్ధ వహిస్తూ వారు చదువు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా శారీరక లోపంతో ఉన్న చిన్నారుల వివరాలు సేకరించాలని, వారికి సైతం విద్యా అందించే దిశగా చర్యలు తీసుకోవాలని, దివ్యాంగుల చిన్నారుల జాబితాను సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పట్టణాలలో వార్డు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ బాల కార్మికులు తప్పకుండా చర్యలు తీసుకోవాలని, పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలలో నమోదు కావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిశ్రమలు, హోటల్స్, ఇటక బట్టిలను తనిఖీ చేసి ఎవరైనా బాల కార్మికులు కనిపిస్తే వారిని వెంటనే పాఠశాలల్లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. వలస కూలీల పిల్లలు సైతం పాఠశాలలో నమోదయ్యేలా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీల కింద నమోదై జాబ్ కార్డ్ కలిగిన ప్రతి కుటుంబంలో పిల్లలు చదువుకుంటున్నారో లేదో పరిశీలించాలని, నిడదలు చదువుకొని పక్షంలో వెంటనే వారిని ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులుగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ జూన్ 6 నుంచి జూన్ 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటి సర్వే చేపట్టి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జూన్ 8 నుంచి జూన్ 10 వరకు 3 రోజులపాటు ఇంటింటికి తిరిగి పిల్లలందరూ పాఠశాలలో నవోదయల చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలు సేకరించి ప్రతి గ్రామంలో గ్రామ రిజిస్టర్లు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పిస్తే కలిగే లాభాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు అందుబాటులో ఉన్న నైపుణ్యం అనుభవం కలిగిన ఉపాధ్యాయుల వివరాలు వివరించాలని విద్యాశాఖ అధికారి అధికారులకు సూచించారు. గ్రామాలలో ఇప్పటివరకు పాఠశాలల్లో నమోదు చేసుకుని పిల్లలను గుర్తించి వారిని వెంటనే పాఠశాలల్లో నమోదు చేయాలి, ప్రత్యేక విద్య అవసరమున్న విద్యార్థులను గుర్తించి వారిని భవిత సెంటర్లో నమోదు చేయాలని అన్నారు. జూన్ 11న ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి బడిబాట కార్యక్రమంలో జరిగిన పురోగతిని చర్చించాలని, జూన్ 12న ప్రతి పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా చేపట్టిన పనులు వివరించాలని, జూన్ 13న జిల్లాలో చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం గురించి పాఠశాలలో వివరించాలని, జూన్ 14న ప్రాథమిక విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించాలని విద్యాశాఖ అధికారి సూచించారు. జూన్ 15న బాలికల విద్యా ప్రాముఖ్యతను వివరించాలని జూన్ 18న ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఐఎపి ప్యానల్ ద్వారా డిజిటల్ విద్యాబోధన విద్యార్థులకు ప్రారంభించాలని, విద్యార్థులచే మొక్కలు నాటించాలని, జూన్ 19న క్రీడ పోటీలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, జెడ్పీ సీఈవో ఉమరాణి, జిల్లా వైద్య అధికారి సుమన్ మోహన్ రావు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వెల్ఫేర్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10న సదరం స్లాట్ బుకింగ్

**డి.ఆర్.డి.ఓ. ఆర్.రవీందర్**

పెద్దపల్లి: దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఈ నెల 10న సోమవారం ఉదయం 11.35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్ శుక్రవారం తెలిపారు. క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు జూన్ 13న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్నవారు జూన్ 20న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, శారీరక అంగ వైకల్యం గలవారు జూన్ 27నాటి క్యాంప్ స్లాట్ కొరకు జూన్ 10న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారులు మీసేవ సదరం స్లాట్ బుకింగ్ రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని డి.ఆర్.డి.ఓ. ఆర్.రవీందర్ తెలిపారు.

# బ్యాంక్ లో చోరీకి విఫలయత్నం

రంగారెడ్డి: బ్యాంకులో చోరికి యత్నించి, ప్రయత్నం బెడిసి కొట్టడంతో దొంగలు పారిపోయిన ఘటన కె.పి.హెచ్.బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కె.పి.హెచ్.బి కాలనీ రోడ్ నెంబర్ 1 లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖను నిర్వహిస్తున్నారు. ఆదివారం సెలవు కావటంతో బ్యాంకును మూసి వేశారు. సోమవారం ఉదయం బ్యాంకును తెరిచేందుకు వచ్చిన సిబ్బంది బ్యాంకులో కారంపొడి చల్లి, వస్తువులు చిందరవందరగా పడి ఉ ఒడడంతో, సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, దొంగలు బ్యాంకు వెనుక ఉన్న కిటికీ ఊచలు తొలగించి లోనికి ప్రవేశించి, సీసీ కెమెరాల పై నల్ల పెయింట్ వేశారు. తమతో పాటు తెచ్చుకున్న గ్యాస్ కట్టర్ సహాయంతో లాకర్ ని తెరిచేందుకు యత్నించారు. ఎంతకూ లాకర్ తెరుచుకోక పోవటంతో, పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు బ్యాంకులో కారం చల్లిన దొంగలు పరారయ్యారు. బ్యాంకు సిబ్బంది ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వం

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యల ప్రదీప్ కుమార్**

పెద్దపల్లి : రాబోయే కాలంలో కూడా ఇదే విధంగా బిజెపి పార్టీకి ఓట్లు వేసి పెద్దపల్లి అసెంబ్లీలో సుఫరిపాలనకు బాట వేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ కోరుతున్నా అన్నారు. బిజెపి పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ముందుగా పెద్దపల్లి పార్లమెంట్, అసెంబ్లీలో మోడీ పటిష్ఠమైన నాయకత్వాన్ని వారి సమర్థ సుపరిపాలన చూసి ఓట్లు వేసిన పెద్దపల్లి ప్రజానీకానికి, రైతులకు, మహిళలకు, యువకులకు, ఉద్యోగస్తులకు, ఇతర అన్ని రకాల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బిజెపి అంత్యోదయ సిద్ధాంతంతో మీద పనిచేస్తుందన్నారు. దృఢమైనా సంకల్పంతో పనిచేస్తున్న బిజెపికి ప్రజలు ఓట్లు వేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ వారి 75 ఏళ్ల పాలనలో ఎస్సీలు, బీసీల పట్ల రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ పట్ల చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలతో కుమ్మక్కై పార్లమెంటుకు వెళ్లకుండా పార్లమెంట్ ఎన్నికలలో ఓడించిన ఘనత కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలదన్నారు. ప్రపంచ స్థాయిలో ప్రపంచ దేశాలు మెచ్చుకునే విధంగా మోడీ పాలన అందించడం చూసిన ప్రజలు బిజెపి పార్టీకి ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో అవినీతి, కుంభకోణాలు, బాంబు బ్లాస్టులు, ఏలాంటి డెవలప్మెంట్ లేకుండా ఉండేదన్నారు. కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం 10 ఏళ్ల పాలనలో ఎలాంటి అవినీతి, కుంభకోణాలు లేకుండా ప్రపంచ స్థాయిలో డెవలప్మెంట్ చేసిన ఘనత మోడీ దన్నారు. దేశం, ప్రపంచ స్థాయిలో మోడీ కి ప్రజలలో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక ఏర్పాటువాద పార్టీలు, కుటుంబ పార్టీలు అన్నీ కలిసి, అబద్ధపు ప్రచారాలు చేస్తూ మళ్లీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, కుల రిజర్వేషన్లు రద్దు చేస్తారని అబద్ధపు ప్రచారాలు చేసి మోడీ కి వ్యతిరేకంగా పోటీ చేశాయన్నారు. అలా చేస్తే 30 పైగా పార్టీలకు 231 సీట్లు రాగా బిజెపి పార్టీకి స్వనీతగా 240 సీట్లు రావడం జరిగిందన్నారు. మోడీ తన కోసమే బ్రతకడం లేదు, దేశం కోసం రాబోయే తరల కోసం, ధర్మం కోసం బతుకుతు న్నారు అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ వారి కూటమి పార్టీలు వారి కుటుంబం కోసం, కుటుంబ పాలన కోసమే బ్రతుకుతున్నార న్నారు. ఏలాంటి అల్లర్లు లేకుండా ఒక్క తుపాకీ తూటా కూడా పేలకుండా రామమందిరాన్ని మోడీ నిర్మిస్తే కేవలం అల్లలు సృష్టించాలనే దురుద్దేశంతో అవి అక్షంతలు కాదు, రేషన్ బియ్యం అని కాంగ్రెస్ సంబంధించిన ఒక మంత్రి అవహేళన చేయడం వారికి సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పాటై 6నెలలు కాకముందే ట్రిబుల్ ఆర్ టాక్స్ పేరుతో తెలంగాణలో ప్రజా సొమ్ము దోచుకుని, కేవలం వారి స్వార్ధ ప్రవచనాల కోసం రాహుల్ గాంధీకి, వారి జాతీయ కాంగ్రెస్ పార్టీకి తరలిస్తు ఈ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ దోచుకుంటుంద న్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారం చేపట్టి ఆరు నెలల్లో ఆ గ్యారంటీలను నెరవేర్చక ఫెయిల్ అయిందని అన్నారు. పండించిన పంటకు రూ.500 బోనస్ సంగతి, రుణమాఫీ ఎప్పుడు, మహిళలకు ఫ్రీ గ్యాస్ కనెక్షన్, 3 తులం బంగారం ఇస్తాన న్నారు అవి ఏవి, ఉ ద్యోగులకు అండగా ఉంటామని నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తామని అధికారం చేపట్టి ఇంతవరకు ఒక నోటిఫికేషన్ ఇవ్వలేద న్నారు. ఒక విధంగా పార్లమెంట్ ఎలక్షన్లలో అత్యధికంగా ఓట్లు బిజెపి పార్టీకే రావడం జరిగిదని, నైతికంగా తెలంగాణలో బిజెపి పార్టీ దగ్గర గెలుపు అన్నారు. రేవంత్ రెడ్డి, మీరు కానీ మీ మంత్రులు గాని, రామ మందిరం గూర్చి మాట్లాడిన మోడీ గురించి మాట్లాడిన హిందు వుల గురించి మాట్లాడిన అక్షింతల గురించి మాట్లాడిన పార్లమెం ట్ ఎన్నికలలో జరిగిన విధంగా తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెడుతారు అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో ఏర్పడే ప్రభుత్వం మీరు అవహేళన చేసిన అక్షింతల పార్టీది, జైశ్రీరామ్ పార్టీది, ధర్మబద్ధ మైన పార్టీది, హిందువుల పార్టీది అని తెలియజేశారు. మరొకసారి రైతులకు మహిళలకు యువకులకు ఉద్యోగస్తులకు కళాకారులకు అన్ని రకల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలరపు పర్వతాలు,ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధి కారి తాత రవి, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, సంతోష్ రెడ్డి, మండల అధ్యక్షులు కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, సంపత్, కారింగుల శ్రీనివాస్, కూకట్ల నాగరాజు, కోదటి రమణారావు, కొప్పుల మహేష్, కౌన్సిలర్ రాజం మహంత కృష్ణ, ఎర్రోళ్ల శ్రీకాంత్, పెంజర్ల రాకేష్, గుడ్ల సతీష్, వేల్పుల రమేష్, పడాల శ్రీధర్, పిట్ట వినయ్, సోడా బాబు,పెరక సాగర్, గదాసిసతీష్ పోగులరాజు, ఆవుల శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు.



# తప్పిపోయిన బాలుడు క్షేమంగా ఇంటికి

మేడ్చల్: బాలానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం రాత్రి 8 గంటల ప్రాంతంలో పదేళ్ళ ఓ బాలుడు మిస్సింగ్ కలకలం రేపింది. సమాచారం అందుకున్న బాలానగర్ సీఐ నవీన్ కుమార్ వెంటనే సిబ్బందిని అప్రమత్తం చేసి గంటల వ్యవధిలోనే మిస్సింగ్ కేసును ఛేదించారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని ఏపీహెబ్ కాలనీ నివసితుడు ఎలిమినేటి రాజశేఖర్ రెడ్డి కుమారుడు ఎలిమినేటి కృతిక కళ్యాణ్ రెడ్డి (10), గురువారం సాయంత్రం ఆడుకుంటానని ఇంటి నుంచి వెళ్లి కనిపించకుండా పోయాడు. దీంతో బాలుని తల్లిదండ్రులు పోలీసులకు కంప్లైంట్ చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ ఫుటేజ్ ఆధారంగా గాలింపు చేపట్టారు. సైకిల్ పై గండిమైసమ్మ వైపు వెళ్లినట్లు గ్రహించిన పోలీసులు. కేసును కొద్ది గంటల్లో ఛేదించి, బాలుని క్షేమంగా తల్లిదండ్రులు అప్పగించారు. బాలుని కుటుంబసభ్యులు క్షేమంగా తమ కొడుకును అప్పగించినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు

# అంగన్వాడి టీచర్లు ఆయమ్మలు ధర్నా

**జీవో నెంబర్ 10 రద్దు చేయాలని డిమాండ్**

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉపాధ్యాయుల సమస్యలను పట్టించుకోవడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని అంగన్వాడి రాష్ట్ర అధ్యక్షురాలు సునీత పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున హైదరాబాద్ నగరంలోని యూసఫ్ గూడా లో ఉ న్న స్త్రీ శిశు సంక్షేమ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సైతం తమ చేత ఎలాంటి సమయాభావం లేకుండా పనులు తీసుకుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము చేస్తున్నటువంటి పనికి తగిన ప్రతిఫలం లభించకపోయినప్పటికీ సామాజిక సేవ భావంతో తాము వీధులు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆయాలు పదవీ విరమణకు దగ్గరగా ఉన్నారని, వారికి తగిన పెన్షన్లు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వేడుకున్నారు. గత ప్రభుత్వం తమకు మోసం చేసిందని ఈ ప్రభుత్వమైనా జీవో నెంబర్ 10 నీ రద్దుచేసి అంగన్వాడి ఉపాధ్యాయు, ఆయాలకు మేలు జరిగేలా చూడాలని వారి పేర్కొన్నారు.

# విద్యార్థులంతా సర్కారు బడిబాట పట్టాలి

**పకడ్బందీగా కార్యక్రమం నిర్వహించాలి..!**

**ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద ఎత్తున విద్యార్థులను చేర్పించాలి**

**విద్యార్థుల ప్రతిభపై వీడియోస్ రూపొందించండి**

**వాట్సాప్ గ్రూపుల్లో సర్క్యులేట్ చేయండి**

**పాఠశాలలను మరింత బలోపేతం చేయాలి**

**ప్రైవేటుకు దీటుగా తయారు చేయాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ : బడికి బాట కార్యక్రమంపై అధికారులతో సమీక్ష

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ల్వారశాలల్లో పెద్ద ఎత్తున విద్యార్థులను చేర్పించాలని, బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పద్ధతి ప్రకారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బడిబాట కార్యక్రమం నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమంపై పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ గ్రామాన బడిబాట కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి బడీడు పిల్లలను గుర్తించి వారి వివరాలు సేకరించాలని పేర్కొన్నారు. వారు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా కృషి చేయాలని తెలిపారు. అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో 1 నుంచి ఐదో తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతోనూ సమావేశం నిర్వహించాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకొని అప్గ్రేడ్ అవుతున్న ఐదు నుంచి ఆరు సంవత్సరాల ఉన్న చిన్నారులను అందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం విజయవంతమైతే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభ, విద్యా బోధన, ఆటపాటలు, ప్రత్యేక కార్యక్రమాలు, విహార యాత్రలపై షార్ట్ వీడియోలు 2, 3 రోజుల్లో రూపొందించాలని ఆదేశించారు. వాటిని అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పంపడంతో పాటు వివిధ గ్రూపుల్లో పెద్ద ఎత్తున షేర్ చేయాలని సూచించారు. దీనిపై విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలలకు మంచి గుర్తింపు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్ షెడ్లు, టాయిలెట్స్ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని, ఈ మేరకు ఈజీఎస్ ద్వారా నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. ఈ నెల 10వ తేదీ వరకు పాఠ్యపుస్తకాలు అందించడంతోపాటు యూనిఫామ్స్ విద్యాశాఖ అధికారులు సిద్ధం చేసి ఉంచాలని సూచించారు. పాఠశాలల్లో శానిటేషన్ సంబంధించిన పనులు చేపట్టాలని పేర్కొన్నారు. పాఠశాలల అభివృద్ధికి సంబంధించి అన్ని వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతం తక్కువ ఉన్నచోట పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. జులైలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు షూస్ అందించే ఏర్పాట్లు చేస్తానని వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను సైతం మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రతిభ గల ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను గుర్తించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రావు, జడ్పి సీఈఓ శ్రీనివాస్, డీపీఓ రవీందర్, డీఆర్డీఓ శ్రీధర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఇన్చార్జి మెప్మా పిడి స్వరూపారాణి, తదితరులు పాల్గొన్నారు.

# పరువుకు భంగం కలిగించిన విలేకరి పై కేసు నమోదు

మెట్ పల్లి: ఓ వ్యక్తి పై తప్పుడు వార్త ప్రసారం చేసి పరువుకు భంగం కలిగించిన గట్టిపెల్లి రాజశేఖర్ అనే (యూట్యూబ్) విలేకరి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. తనపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు వచ్చిందని ఆ వార్తను తన ఛానల్ లో ప్రసారం చేయకుండా ఉండేందుకు తనకు 25 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసి, ఇవ్వకపోవడంతో తన యూట్యూబ్ ఛానల్ లో తప్పుడు వార్త ప్రసారం చేసి పరువుకు భంగం కలిగించడం తో పాటు డబ్బుల కోసం బ్లాక్ మెయిల్ కు పాల్పడినట్లు పట్టణానికి మహ్మద్ షాకీర్ సిద్ధికి ఇచ్చిన పిర్యాదు మేరకు రాజశేఖర్ పై సెక్షన్ 384,501ల క్రింద కేసు నమోదు చేసినట్లు ఎస్సైచిరంజీవి తెలిపారు..

# హమాలి వేతనాలు పెంచాలని అందోళన

హైదరాబాద్: హమాలి కార్మికుల వేతనాలు పెంచాలని బేగంబజార్,ఉస్మాన్ గంజ్ లలో విధులు బహిష్కరించి ఆందోళనకు దిగిన హమాలి కార్మికులు. న్యూ ఉస్మాన్ గంజ్ అమాలి సంఘం ఆధ్వర్యంలో ట్రాన్స్పోర్ట్ లో పనిచేస్తున్న హమాలి కార్మికులు ఉస్మాన్ గంజ్ లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలిండియా కార్మిక సంఘం అధ్యక్షుడు బాక్రీ,హైద్రాబాద్ కార్మిక సంఘం అధ్యక్షుడు ధన్రాజ్ కార్మికులతో కలసి మార్కెట్ ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించి తమ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈసందర్భంగా బాక్రీ మాట్లాడుతూ..గత 2సంవత్సరాలుగా హమాలిలా కూలీలు పెంచకుండా ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాలు నిర్లక్ష్యం చేసత్తా..కార్మికుల పొట్టకొడుతున్నారని మండిపడ్డారు.గత 2సంవత్సరాలుగా 20శాతం కూలీ పెంచాలని అగ్రిమెంట్ ఉన్న... ట్రాన్స్పోర్ట్ హోనర్ అసోసియేషన్ నిర్లక్ష్యం వహిస్తువస్తున్నారని అన్నారు.ట్రాన్స్పోర్ట్ హోనర్స్ అసోసియేషన్ తమ డిమాండ్లు పరిష్కరించకపోతే..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తమ ఆందోళనలు ఉధృతం చేస్తు.. బేగంబజార్,ఉస్మాన్ గంజ్ మార్కెట్ పూర్తిగా స్తంభింపచేస్తాం అని కార్మికసంఘాలు హెచ్చరించాయి.దీనిపై ప్రభుత్వం, లేబర్ కమిషన్, పోలిస్ అధికారులు స్పందించి తమ డిమాండ్ల పరిస్కారనికి కృషి చేయాలని కోరారు.

# ధోని మాస్టర్ మైండ్.. విరాట్ ఊచకోత! పాక్‌పై ఎన్నో అద్భుతాలు



భారత్-పాకిస్తాన్ యుద్ధానికి సర్వం సిద్ధమైంది. అయితే మీరు అనుకుంటున్నట్లు ఈ యుద్ధం బోర్డర్‌లో కాదు క్రికెట్ మైదానంలో. టీ20 వరల్డ్‌కప్-2024లో భాగంగా ఆదివారం(జూన్ 9)న న్యూయర్క్ వేదికగా భారత్-పాక్ జట్లు తాడోపేడో తెల్చుకోనున్నాయి.

ఈ మ్యాచ్ కోసం ఇరు జట్లు తమ అస్త్రశాస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ మ్యాచ్‌లో గెలిచి పాక్‌ను మరోసారి చిత్తు చేయాలని భారత జట్టు భావిస్తుంటే.. పాకిస్తాన్ మాత్రం టీ20 వరల్డ్‌కప్-2021ను మళ్లీ రీపీట్ చేయాలని వ్యూహాలు రచిస్తోంది.

అగ్రరాజ్య నడిబొడ్డున జరుగుతున్న ఈ దాయదుల పోరు కోసం ఇరు దేశాల అభిమానులు మాత్రమే కాకుండా యావత్తు ప్రపంచం ఎదురు చూస్తోంది. ఈ నేపథ్యంలో టీ20 వరల్డ్‌కప్ టోర్నీల్లో ఇప్పటివరకు ఇరు జట్ల మధ్యజరిగిన హైవోల్టేజ్ మ్యాచ్‌లపై ఓ లుక్కేద్దం.

బాల్ అవుట్.. ధోని మాస్టర్ మైండ్

దక్షిణాఫ్రికా వేదికగా 2007లో తొట్టతొలి టీ20 వరల్డ్‌కప్ ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో భాగంగా దర్బన్ వేదికగా తొలి టీ20 మ్యాచ్‌లో భారత్-పాకిస్తాన్ జట్లు తలపడ్డాయి. అయితే ఈ చిరకాల ప్రత్యర్థులు తలపడిన తొలి మ్యాచే అభిమానులను మునివేళ్లపై నిలబెట్టింది.

తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 141 పరుగులు చేసింది. ఆ తర్వాత పాకిస్తాన్ కూడా నిర్ణీత 20 ఓవర్లలో పాకిస్తాన్ కూడా 141 పరుగులే చేసింది. ఇరు జట్లు సమంగా పోరాడడంతో మ్యాచ్ టైగా ముగిసింది. అయితే అప్పటికి సూపర్ ఓవర్ రూల్ అమలు లేకపోవడంతో అంపైర్‌లు మ్యాచ్ ఫలితాన్ని తేల్చేందుకు బౌల్ అవుట్ పద్ధతిని ఎంచుకున్నారు. ఈ రూల్ ఫుట్‌బాల్‌లో పెనాల్టీ షూట్‌ను పోలి ఉంటుంది. బాల్ అవుట్‌కు అంతా సిద్ధమైంది. అందరిలో ఒకటే ఉత్కంఠ. ఇందుకోసం టీమిండియా సెహ్వాగ్, ఊతప్ప, శ్రీశాంత్, ఇర్ఫాన్ పఠాన్, హోర్భజన్‌సింగ్ పేర్లను ప్రకటించగా.. పాక్ జట్టు ఉమర్‌గుల్, సోహైల్ తన్వీర్, అరాఫత్, షాహిద్ అఫ్రిది, అసిఫ్‌లను ఎంచుకుంది. హోర్భజన్ సింగ్‌లు నేరుగా బంతి వికెట్లను తాకేలా బౌలింగ్ చేయగా.. పాక్ బౌలర్లు యాసిర్ ఆరాఫత్, ఉమర్ గుల్, షాహిద్ అఫ్రిదిలు విఫలమయ్యారు. దీంతో టీమిండియా 3-0 తేడాతో విజయం సాధించింది.

ఇక బాల్ అవుట్‌లో భారత్ విజయం సాధించడంలో కెప్టెన్ ధోనిది కీలక పాత్ర. త్రో చేసే క్రమంలో ప్లేయర్ల ఏకాగ్రత చెదరకుండా ఉండటం కోసం వికెట్ల వెనుక మోకాళ్ల మీద కూర్చున్నాడు. దీంతో భారత ప్లేయర్లు పాక్‌పై సాధించారు.

ఫైనల్లో ఉత్కంఠ..

ఇక అనుహ్యంగా మొట్టమొదటి టీ20 వరల్డ్‌కప్ ఫైనల్లో చిరకాల ప్రత్యర్థులైన భారత్-పాక్ జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితమైన ఫైనల్ పోరు పాక్‌పై భారత్ విజయం సాధించింది. అండర్ డాగ్స్‌గా బరిలోకి దిగిన భారత్ ఆఖరి బంతికి పాక్‌ను ఓడించి తొలి టైటిల్‌ను సొంతం చేసుకుంది.

ఆఖరి ఓవర్‌లో పాక్ విజయానికి 13 పరుగులు అవసరమయ్యాయి. ఆఖరి ఓవర్ వేసే బాధ్యతను కెప్టెన్ ధోనీ జోగిందర్ శర్మకు అప్పగించాడు. క్రీజులో మిస్బా ఉల్ హక్ ఉన్నాడు. ఈ క్రమంలో మొదటి బంతిని జోగిందర్ వైడ్ వేయగా.. రెండో బంతిని డాట్ చేశాడు. కానీ మూడో బంతికి మాత్రం భారీ సిక్స్ సమర్పించుకున్నాడు.

చివరి 4 బంతుల్లో పాక్ విజయానికి 6 పరుగులు అవసరం కాగా.. చేతిలో ఒక వికెట్ మాత్రమే ఉంది. ఈ దశలో స్కూప్ షాట్ ఆడిన మిస్బా ఉల్ హక్ షార్ట్ ఫైన్ లెగ్‌లో శ్రీశాంత్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో భారత్ తొట్టతొలి టీ20 వరల్డ్‌కప్ ఛాంపియన్స్‌గా నిలిచింది.

విరాట్ కోహ్లి సూపర్ ఇన్నింగ్స్..

ఇక పాకిస్తాన్‌పై టీమిండియా స్టార్ విరాట్ కోహ్లి ఆడిన ఇన్నింగ్స్‌లు అన్ని ఒక ఎత్తు.. టీ20 వరల్డ్‌కప్-2022లో దాయాదిపై ఆడిన ఇన్నింగ్స్ ఒక ఎత్తు. 2022లో జరిగిన పొట్టి ప్రపంచకప్‌లో పాక్ విరాట్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.

ఓటమి తప్పదనుకున్న చోట కోహ్లి తన విరోచిత పోరాటంతో టీమిండియాకు సంచలన విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ ఇఫ్తికార్ అహ్మద్ (51), షాన్ మసూద్ (52) హాఫ్ సెంచరీలు చేయడంతో.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది.

అనంతరం 160 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 10 ఓవర్లు ముగిసే సరికి 45 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. దీంతో పాక్ విజయం తథ్యమని అంతా భావించారు. కానీ క్రీజులో ఒక పోరాట యోధుడు ఉన్నాడన్న విషయం అందరూ మర్చిపోయారు.

విరాట్ హార్దిక్‌తో కలిసి ఆచితూచి ఆడుతూ టీమిండియాను మ్యాచ్‌లో ఉంచాడు. చివరి 6 బంతుల్లో టీమ్ఇండియాకు విజయానికి 16 పరుగులు అవసరమయ్యాయి. మహ్మద్ నవాజ్ వేసిన ఆఖరి ఓవర్‌లో పాండ్యా ఔటైనా, విరాట్ కోహ్లి నోబాల్ ను సిక్స్‌గా మలిచి టీమిండియా డగౌట్‌లో జోష్‌ను నిప్పాడు. ఆ తర్వాత ఫ్రీహిట్ బంతికి 3 పరుగులు తీశారు. చివరి బంతికి అశ్విన్ సింగిల్ తీయడంతో భారత్ చారిత్రత్మక విజయాన్ని అందుకుంది.

# పాక్ క్రికెట్‌కు బ్లాక్ డే.. బాబర్ సేనపై దుమ్మెత్తిపోస్తున్న మాజీలు




ఇస్లామాబాద్: తొలిసారి టీ20 వరల్డ్ కప్ టోర్నీలో ఆడుతున్న అమెరికా చేతిలో 'సూపర్ ఓవర్'లో ఓడిన పాకిస్థాన్ క్రికెట్ జట్టుపై ఆ దేశ మాజీ ఆటగాళ్లు, విశ్లేషకులు దుమ్మెత్తిపోస్తున్నారు.

ఇది పాక్ క్రికెట్‌కు 'బ్లాక్ డే' అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాబర్ సేన వ్యూహాత్మక తప్పిదాలకు పాల్పడి మూల్యం చెల్లించుకున్నదని మాజీ సారథులు రమీజ్ రాజా, వసీం అక్రమ్, మోయిన్ ఖాన్ వాపోయారు.

సూపర్ ఓవర్‌లో లెఫ్టార్మ్ పేసర్ అయిన నేత్రావల్కర్ బౌలింగ్‌లో ఫకర్ జమాన్‌కు స్ట్రైకింగ్ ఇవ్వకుండా ఇఫ్తికార్ బ్యాటింగ్‌కు రావడాన్ని వాళ్లు తప్పుబట్టారు. వసీం అక్రమ్ మాట్లాడుతూ.. 'పాకిస్థాన్ ఇలా ఆడుతుందని నేను కలలో కూడా ఊహించలేదు. ఇది చాలా విషాదకరం. సూపర్-8కు వెళ్లాలంటే భారత్‌తో పాటు ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో గెలవాలి. లేకుంటే కష్టమే' అని అన్నాడు. విజయానికి అమెరికాకు అర్హత ఉన్నదని మాజీ కెప్టెన్ మియాందాద్ వ్యాఖ్యానించాడు. హాఫీజ్, అక్మల్ సైతం తమ యూట్యూబ్ చానల్స్ వేదికగా బాబర్ సేనపై నిప్పులు చెరిగారు.

# నీ బతుక్కి కోహ్లీతో పోలికా..? బాబర్ ఆజమ్ పరువుతీసిన ఇంటర్నేషనల్ సెలబ్రెటీ!




టీ20 వరల్డ్ కప్ 2024లో అమెరికా చేతిలో ఓడిపోయిన పాకిస్థాన్‌పై విమర్శల వర్షం ఇంకా తగ్గడం లేదు. పాక్ టీమ్‌తో పాటు ఆ జట్టు కెప్టెన్ బాబర్ ఆజమ్‌పై కూడా సోషల్ మీడియాలో దారుణమైన ట్రోలింగ్ జరుగుతోంది. తాజాగా సోషల్ మీడియాలో సెలబ్రెటీలో చెలామణి అవుతున్న స్పీడీ అనే వ్యక్తి తాజాగా పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ పరువుతీసేలా మాట్లాడాడు. అమెరికాతో మ్యాచ్ ఓటమి తర్వాత.. బాబర్ ఆజమ్ ఈజ్ ఇన్ డర్ట్ అంటూ పేర్కొన్నాడు. అమెరికాపై మ్యాచ్ గెలవలేవు.. నువ్వు ఎలా కోహ్లీ అవుతానని అనుకుంటున్నావ్ అంటూ కామెంట్ చేశాడు. వన్డే వరల్డ్ కప్ 2023 సమయంలో ఇండియాకు వచ్చిన ఈ స్పీడీ అనే కుర్రాడు ముంబై వీధుల్లో పర్యటిస్తూ హల్చల్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు బాబర్ ఆజమ్ గురించి మాట్లాడి అతని పరువుతీశాడు. అయితే.. ఇదే విషయంపై సోషల్ మీడియాలో కొంతమంది క్రికెట్ అభిమానులు బాబర్‌పై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. అమెరికాపై కూడా మ్యాచ్ గెలవలేని టీమ్‌కు కెప్టెన్ బాబర్ ఆజమ్ అని, స్లో బ్యాటింగ్‌తో అమెరికాపై పాక్‌ను ఓడించే బ్యాటర్ బాబర్ ఆజమ్ అంటూ విమర్శలు చేస్తున్నారు. ఇలాంటి క్రికెటర్‌ను విరాట్ కోహ్లీతో ఎలా పోలుస్తారంటూ తిట్టిపోస్తున్నారు. బాబర్ ఆజమ్ కెరీర్ స్టార్టింగ్‌లో అతన్ని విరాట్ కోహ్లీతో పోల్చేవారు. కానీ, దాన్ని పాక్ మాజీ క్రికెటర్లే చాలా మంది ఖండించారు. కోహ్లీ గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ అని, కోహ్లీ సాధించిన దానిలో 30 శాతం కూడా బాబర్ సాధించలేదని.. అలాంటి బాబర్‌ను కోహ్లీతో పోల్చడం సరికాదని అన్నారు. ఇప్పుడు అమెరికాపై పాకిస్థాన్ ఓడిపోవడం, ఆ ఓటమికి బాబర్ ఆజమ్ ఆడిన స్లో ఇన్నింగ్స్ కారణం అంటూ విమర్శలు రావడంతో.. నీ బతుక్కి కోహ్లీతో పోలికా అంటూ బాబర్ ఆజమ్‌ను దారుణంగా ట్రోల్ చేస్తున్నారు క్రికెట్ అభిమానులు. ఇలా ట్రోల్ చేస్తున్న వారిలో పాకిస్థాన్ క్రికెట్ అభిమానులు కూడా ఉండటం గమనార్హం. ఆ దేశ క్రికెట్ అభిమానుల నుంచి కూడా పాక్ జట్టు తీవ్ర విమర్శలు ఎదుర్కొంటుంది. అసోసియేట్ టీమ్‌గా ఉన్న అమెరికాపై ఓటమిని పాక్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. మరి బాబర్‌పై స్పీడీ చేసిన కామెంట్‌తో పాటు, అతనిపై వస్తున్న విమర్శలపై మీ అభిప్రాయాలను కామెంట్ల రూపంలో తెలియజేయండి.

# ప్రజ్ఞానంద దూకుడు

స్టావింగర్ (నార్వే) : నార్వే చెస్ 2024లో భారత యువ కెరటం ఆర్. ప్రజ్ఞానంద దూకుడు కొనసాగించాడు. తొమ్మిదో రౌండ్‌లో వరల్డ్ నం.2 ఫాబియానో కరువాన (అమెరికా)పై విజయం సాధించాడు. ఫాబియానోపై గెలుపుతో 13 పాయింట్లకు ఎగబాకిన ప్రజ్ఞనంద మూడో స్థానంలో నిలిచాడు. వరల్డ్ నం.1, లోకల్ హీరో మాగస్ కార్ల్‌సన్.. అలిరెజాపై విజయం సాధించి 16 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. మరో మ్యాచ్‌లో వరల్డ్ చాంపియన్ డింగ్ లైరెన్ చేతిలో ఓడిన హికారు నకమురు (14.5 పాయింట్లు) (అమెరికా) రెండో స్థానానికి పరిమితం అయ్యాడు. మహిళల విభాగంలో ఆర్ వైశాలి, కోనేరు హంపి చైనా గ్రాండ్‌మాస్టర్ల చేతిలో ఓటమి చెందారు.

# టీమిండియాకు బిగ్ షాక్.. మళ్లీ గాయపడిన రోహిత్ శర్మ



టీ20 ప్రపంచకప్- 2024లో ఆసక్తికర పోరుకు మరో 24 గంటల సమయం మాత్రమే ఉంది. ఈ మెగా టోర్నమెంట్ లో భాగంగా రేపు (జూన్ 9) న్యూయర్క్ వేదికగా భారత్- పాకిస్తాన్ జట్లు మధ్య జరగనుంది. ఈ హై వోల్టేజ్ మ్యాచ్ కు ముందు టీమిండియాకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఇండియా సారథి రోహిత్ శర్మ మళ్లీ గాయపడ్డాడు. పాకిస్తాన్ తో మ్యాచ్‌కు ముందు నెట్ ప్రాక్టీస్ చేస్తుండగా రోహిత్ బొటన వేలికి గాయమైంది. త్రోడౌన్ స్పెషలిస్ట్ నువాన్ వేసిన బంతి అనూహ్యంగా బౌన్స్ కావడంతో అది కాస్తా.. రోహిత్ చేతి వేలికి తగిలింది. వెంటనే వైద్య సిబ్బంది స్టేడియంలోకి పరిగెత్తుకుంటూ వచ్చి హిట్‌మ్యాన్‌కు ప్రథమ చికిత్స అందించారు.

కానీ, నొప్పి తగ్గకపోవడంతో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రాక్టీస్ సెషన్స్ మధ్యలోనే నుంచి వెనుదిరిగిపోయాడు. అయితే, రోహిత్ గాయంపై జట్టు యాజమాన్యం గానీ, బీసీసీఐ గానీ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటనను వెల్లడించలేదు. ఒకవేళ రేపు పాకిస్తాన్ తో జరిగే మ్యాచ్ కు రోహిత్ దూరమైతే టీమిండియాకు గట్టి షాక్ అని చెప్పుకోవాలి. కాగా అంతకు ముందు ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో పేసర్ మార్క్ అడైర్ వేసిన ఓ బౌన్సర్ హిట్‌మ్యాన్ మోచేతికి తాకడంతో అతడు నొప్పితో అల్లాడిపోయాడు. ఇక, ఆ తర్వాత ఫిట్‌నెస్ సాధించిన హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ అనుహ్యంగా మరోసారి గాయపడ్డాడు. కాగా, రోహిత్ రేపు జరిగే మ్యాచ్ ఆడేది అనుమానంగా మారింది.

# ఆదివారం పాక్‌తో మ్యాచ్.. గజగజ వణికిపోతున్న ఆ ఇద్దరు.. నాకేం భయం లేదంటోన్న రన్ మెషీన్..




భారత్ వర్సెస్ పాకిస్థాన్ మధ్య టీ20 ప్రపంచ కప్ మ్యాచ్‌కు 2 రోజుల కంటే తక్కువ సమయం మాత్రమే మిగిలి ఉంది .

ఆదివారం, జూన్ 9, న్యూయార్క్‌లోని కొత్తగా నిర్మించిన నాసావు కౌంటీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ప్రపంచంలోనే అతిపెద్ద మ్యాచ్ జరగనుంది. ఐర్లాండ్‌పై గెలిచి ఈ మ్యాచ్‌లో అడుగుపెట్టనున్న భారత జట్టు ఒకవైపు.. ఆతిథ్య యూఎస్‌ఏ చేతిలో ఓడిన పాకిస్తాన్ జట్టు మరోవైపు.. తాడోపేడో తేల్చుకోనున్నాయి. అయితే, పాక్ జట్టుపై భారత బ్యాట్స్‌మెన్స్ జాగ్రత్తగా ఉండాల్సిందే. . ముఖ్యంగా రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్‌ల రికార్డు పాక్ జట్టుపై చాలా పేలవంగా ఉంది. మరోవైపు విరాట్ కోహ్లీ పాక్ బౌలర్లను ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాడు.

1. రోహిత్ శర్మ:

టీ20 అంతర్జాతీయ ఫార్మాట్‌లో పాకిస్థాన్‌పై అత్యంత ప్రమాదకరమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకరైన టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ చాలా చెత్త రికార్డును కలిగి ఉన్నాడు. టీ20 ప్రపంచకప్ చరిత్రలో, రోహిత్ శర్మ పాకిస్తాన్‌తో 6 మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 68 పరుగులు మాత్రమే చేశాడు. 17 ఏళ్ల క్రితం 2007లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో రోహిత్ కేవలం 30 పరుగులు మాత్రమే చేశాడు. ఆ తర్వాత పాకిస్థాన్‌పై వరుసగా పరాజయాలు చవి చూస్తూనే ఉన్నాడుజ

2. సూర్యకుమార్ యాదవ్..

సూర్యకుమార్ యాదవ్ బ్యాట్ కూడా ఇప్పటివరకు పాకిస్థాన్‌పై మౌనంగానే ఉంది. పాకిస్థాన్‌తో ఇప్పటివరకు మొత్తం 4 మ్యాచ్‌లు ఆడి 57 పరుగులు మాత్రమే చేశాడు. సూర్యకుమార్ యాదవ్ టీ20 ప్రపంచ కప్ 2021, 2022లో పాక్ బౌలర్లను రెండుసార్లు ఎదుర్కొన్నాడు. అందులో అతను వరుసగా 11, 15 పరుగులు చేశాడు.

3. విరాట్ కోహ్లీ..

రోహిత్, సూర్య పాకిస్తాన్‌పై దారుణంగా విఫలమైనప్పటికీ, విరాట్ కోహ్లీ మాత్రం భిన్నంగా, పాకిస్తాన్ జట్టుపై చెలరేగిపోయాడు. టీ20 ప్రపంచకప్ చరిత్రలో, విరాట్ కోహ్లీ ఇప్పటివరకు పాకిస్తాన్‌తో 5 మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను ఒక్కసారి మాత్రమే ఔట్ అయ్యాడు. కింగ్ కోహ్లీ ఈ 5 మ్యాచ్‌ల్లో 4 అర్ధ సెంచరీల సాయంతో 308 పరుగులు చేశాడు.

# సూపర్-8కు అర్హత సాధించే పసికూనలు ఇవే!




టీ20 వరల్డ్ కప్-2024లో రోజురోజుకో సంచలనాలు నమోదవుతున్నాయి. వ్యాఖ్యాతలు, విశ్లేషకుల అంచనాలు తలకిందులవుతున్నాయి. బలమైన జట్లు ఘోర పరాజయాలను చవిచూస్తున్నాయి. అండర్‌డాగ్స్‌గా బరిలోకి దిగిన టీమ్స్ సంచలన విజయాలు సాధిస్తున్నాయి. స్వల్ప స్కోరులు నమోదవుతున్నప్పటికీ, బంతి బ్యాటు మధ్య భీకరంగా సాగుతున్న పోరులతో ఈ ప్రపంచకప్ అత్యంత ఆసక్తికరంగా మారింది. దీంతో మెగాటోర్నీ ప్రారంభానికి ముందు ఉన్న అంచనాలు క్రమంగా మారిపోతున్నాయి. సూపర్-8కు అర్హత సాధించే టీమ్స్ కొత్త ప్రిడిక్షన్స్ మొదలయ్యాయి. మెగా టోర్నీ సూపర్-8 క్వాలిఫై కోసం ఇరవై దేశాలు మొత్తంగా 40 మ్యాచ్‌లు ఆడనున్నాయి. ఇప్పటికీ 15 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. దీంతో ఇప్పుడే తదుపరి దశకు అర్హత సాధించే జట్లు ఏవని తేల్చడం అసాధ్యమే. కానీ కొన్ని పసికూన జట్లు సూపర్-8 రేసులో ముందంజలో ఉన్నాయి. బెర్త్‌ను దాదాపు ఖరారు చేసుకున్నాయి.

అగ్రరాజ్యం అమెరికాకు అవకాశం గ్రూప్-ఏలో భారత్, పాకిస్థాన్ సూపర్-8కు అర్హత సాధిస్తాయని భావించారంతా. కానీ యూఎస్‌ఏ చేతిలో పాకిస్థాన్ ఓటమి పాలవ్వడంతో సమీకరణాలు మారిపోయాయి. అమెరికా ఆడిన రెండింట్లో గెలిచి నాలుగు పాయింట్లతో టేబుల్ టాప్‌లో ఉంది. భారత్, ఐర్లాండ్‌తో జరగనున్న మ్యాచ్‌ల్లో ఓ విజయం సాధిస్తే తదుపరి దశకు వెళ్లడానికి యూఎస్‌ఏకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే సూపర్ ఓవర్‌లో పాక్‌పై గెలవడంతో అమెరికాకు నెట్‌రన్‌రేటు పెరగలేదు. సూపర్-8 క్వాలిఫికేషన్‌పై నెట్‌రన్‌రేటు ప్రభావం చూపే అవకాశాలూ ఉంటాయి.

గ్రూప్-బీలో వరుణుడి ఎఫెక్ట్

ఇంగ్లండ్‌తో జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దవ్వడంతో స్కాట్లాండ్ మూడు పాయింట్లతో టేబుల్ టాప్‌లో ఉంది. దీంతో సూపర్-8 రేసులో స్కాట్లాండ్ ముందంజలోనే ఉంది. అయితే ఆ దశకు అర్హత సాధించాలంటే స్కాట్లాండ్‌కు అదృష్టం కూడా కలిసిరావాలి. ఒమన్, ఆస్ట్రేలియాతో జరగనున్న మ్యాచ్‌ల్లో ఓ పోరు తప్పక గెలవాలి. మరోవైపు ఆస్ట్రేలియా చేతిలో ఇంగ్లండ్ ఓడిపోవాలి. అంతేగాక అంతిమంగా ఇంగ్లండ్ కంటే ఎక్కువ నెట్‌రన్‌రేటు ఉంటే స్కాట్లాండ్ సూపర్-8కు చేరుతుంది.

అఫ్గానిస్థాన్ బెర్త్ కన్ఫార్మ్

గ్రూప్-సీ నుంచి అఫ్గానిస్థాన్ సూపర్-8కు అర్హత సాధించడం దాదాపు ఖాయమే. న్యూజిలాండ్, ఉగాండ మ్యాచ్‌ల్లో భారీ తేడాతో గెలిచిన అఫ్గాన్ о5.225 నెట్‌రన్‌రేటుతో టాప్‌లో ఉంది. పపువా న్యూ గినియా, వెస్టిండీస్‌లతో తర్వాత జరగనున్న మ్యాచ్‌ల్లో ఒక్కటి గెలిచినా అఫ్గానిస్థాన్ సునాయాసంగా సూపర్-8కు చేరుతుంది. ఇక గ్రూప్-డీ నుంచి సూపర్-8 రేసులో పసికూన జట్లు నెదర్లాండ్స్, బంగ్లాదేశ్ కూడా ఉన్నాయి. అయితే గ్రూప్-డీలో మరికొన్ని మ్యాచ్‌లు సాగే వరకు ఏ జట్టుపై ఓ అంచనాకు రాలేం.

# స్కాట్లాండ్ మురిసె!

**- నమీబియాపై 5 వికెట్లతో గెలుపు**

**- మైకల్ లీస్క్ ఆల్‌రౌండ్ ప్రదర్శన**

**- నమీబియా 155/9, స్కాట్లాండ్ 157/5**

బ్రిడ్జ్‌టౌన్: మైకల్ లీస్క్ (35, 17 బంతుల్లో 4 సిక్స్‌లు), (1/16) ఆల్‌రౌండ్ ప్రదర్శనతో చెలరేగాడు. తొలుత బంతితో ఆకట్టుకున్న మైకల్ లీస్క్.. ఛేదనలో బ్యాట్‌తో గెలుపు ఇన్నింగ్స్‌తో కదం తొక్కాడు. మైకల్ మెరుపు ప్రదర్శనతో గ్రూప్-బిలో నమీబియాపై స్కాట్లాండ్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 156 పరుగుల ఛేదనలో స్కాట్లాండ్ బ్యాటర్లు ఆకట్టుకున్నారు. ఓపెనర్ మైకల్ జోన్స్ (26, 20 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), రిచీ బెరింగ్టన్ (47 నాటౌట్, 35 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించారు. మరో 9 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించిన స్కాట్లాండ్ మెరుపు విజయంతో గ్రూప్‌లో అగ్రస్థానం కైవసం చేసుకుంది. అంతకుముందు, నమీబియా తొలుత 20 ఓవర్లలో 9 వికెట్లకు 155 పరుగులు చేసింది. గెరార్డ్ ఎరాస్మస్ (52, 31 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో రాణించాడు. స్కాట్లాండ్ స్టార్ మైకల్ లీస్క్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.

మైకల్ మెరువగా.. : స్కాట్లాండ్ లక్ష్యం 156 పరుగులు. బ్రిడ్జ్‌టౌన్‌లో స్లో పిచ్‌పై ఈ లక్ష్య ఛేదన కష్టమే. తొలి పది ఓవర్లలో మూడు వికెట్లు చేజార్చుకున్న స్కాట్లాండ్%ా% మ్యాచ్‌పై పట్టు బిగించలేదు. జార్జ్ మున్సె (7), మైకల్ జోన్స్ (26), బ్రాండన్ మెక్‌ములన్ (19)లు ఆరంభంలో మెప్పించారు. రిచీ బెరింగ్టన్ (47 నాటౌట్) కెప్టెన్సీ ఇన్నింగ్స్‌తో కదం తొక్కాడు. మాథ్యూ క్రాస్ (3) నిరాశపరిచినా మైకల్ లీస్క్ (35) తోడుగా స్కాట్లాండ్‌ను గెలుపు తీరాలకు చేర్చాడు. బెరింగ్టన్, మైకల్ జోడీ 42 బంతుల్లోనే 74 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి నమీబియా ఆశలను ఆవిరి చేసింది. ఆఖర్లో మైకల్ నిష్క్రమించినా.. క్రిస్ (4 నాటౌట్) తోడుగా బెరింగ్టన్ లాంఛనం పూర్తి చేశాడు. నమీబియా బౌలర్లలో ఎరాస్మస్ (2/29), రూబెన్ (1/36), బెర్నార్డ్ (1/20) రాణించారు.

ఎరాస్మస్ షో : టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న నమీబియా మంచి స్కోరు సాధించింది. ఓపెనర్ కోట్జే (0) నిరాశపరిచినా.. నికోలస్ డావిన్ (20), జాన్ ఫ్రైలింక్ (12) రాణించారు. మిడిల్ ఆర్డర్‌లో గెరార్డ్ ఎరాస్మస్ (52) అర్ధ శతక ఇన్నింగ్స్‌తో నమీబియాను ఆదుకున్నాడు. జేన్ గ్రీన్ (28, 27 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్), డెవిడ్ వైసీ (14), స్మిత్ (11) విలువైన పరుగులు జోడించారు. స్కాట్లాండ్ బౌలర్లలో బ్రాడ్ వీల్ (3/33),బ్రాడ్ (2/16)లు వికెట్ల వేటలో మెప్పించారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**